పరిశుభ్రత విషయంలో నిర్లక్ష్యం తగదు

- గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన జడ్పీ సీఈఓ

చిల్లకూరు, అక్టోబర్ 24 ప్రభాతవార్త: మండల పరిధిలోని కడివేడు గ్రామ పంచాయతీలో ఇటీవల మంజూరైన ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకం కింద మంజూరైన పనులు జరుగుతున్న విషయాన్ని శుక్రవారం జడ్పీ సీఈవో జె.మోహన్‌రావు పరిశీలించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో రికార్డు పరిశీలించిన అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టి ఐడిఆర్ఎస్ ప్రోగ్రాంలో భాగంగా ప్రతిరోజు జిల్లా పరిషత్‌పై అధికారుల నుండి గ్రామస్థాయి అధికారులు వరకు ఉదయం గ్రామాల్లోకి వెళ్లి శుభ్రత పరిశుభ్రత మరియు చెత్తను సేకరించి కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని దీనిలో భాగంగా శుక్రవారం కడివేడు రావడం జరిగింది అన్నారు. అయితే ఇక్కడ కొంత మేరకే ఈ కార్యక్రమం జరుగుతుందని తక్కువ స్థాయిలోనే ప్రజల నుండి స్పందన రావడం జరిగిందని పూర్తిస్థాయిలో అధికారులు పనిచేసే 100 శానిటేషన్ చెత్త సేకరణ విషయంలో రిజల్ట్ రావాలన్నారు. అదేవిధంగా మండలంలో కడివేడు గ్రామంలో సైడ్ కాలువలకు 15 లక్షలు త్రాగునీటికి బోరు, వాటర్‌కి 15 లక్షలు మంజూరు కావడం జరిగిందని అతి త్వరలో ఈ పనులు పూర్తి చేస్తామన్నారు. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయంలో భారీ స్థాయిలో నగదు పనులు కోసం ఖర్చు పెట్టడం జరిగిందని కానీ పూర్తి స్థాయిలో రికార్డులు నమోదు కాలేదని ఎవరైనా పనులు చేయకుండా నగదు దుర్వినియోగం చేసుంటే కఠినంగా చర్యలు చేపడతామన్నారు. అదేవిధంగా ఇటీవల జిల్లా కలెక్టర్ గూడూరు నియోజకవర్గంలో చిల్లకూరు, కోట, వెంకటగిరి, నాయుడుపేట ప్రాంతాల్లో పొడి తడి చెత్తలను వేరు చేసే ప్లాంట్లు పరికరాలను ఏర్పాటు చేయాలంటే రెవెన్యూ అధికారులు ఒక్కో ప్లాంట్‌కి రెండు ఎకరాలు చొప్పున స్థలం కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గోపి, ఏవో రామ్మోహన్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుమన్ రెడ్డి, ఇన్చార్జి ఈవో ఆర్‌డి శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి ఆలీ భాష, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మిప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

వేదాంతపురం అగ్రహారంలో విషాదం

స్వర్ణముఖినదిలో ఈతకు వెళ్ళి...

ఒకరు మృతి, ముగ్గురు గల్లంతు

-స్వర్ణముఖీలో ఈతకెళ్లిన ఏడుగురు యువకులు
-ఒకే కుటుంబంలో ఒకరు మృతి మరోకరు గల్లంతు
-సంఘటన స్థలానికి చేరుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని
-పోలీసు, రెవెన్యూ, ఫైర్ సిబ్బందిచే గాలింపు చర్యలు
-బోరున విలపిస్తున్న తల్లిదండ్రులు

తిరుపతిరూరల్, అక్టోబర్ 24 ప్రభాతవార్త: తిరుపతిరూరల్ మండలం వేదాంతపురం గ్రామ పంచాయతీలో విషాదం చోటు చేసుకుంది. వేదాంతపురం అగ్రహారానికి చెందిన ఏడుగురు బాలురు స్వర్ణముఖిలో సరదాగా ఈత కొట్టడానికి వెళ్లి ప్రమాదానికి గురైయ్యారు. స్వర్ణముఖినదిలో ఇసుక దిబ్బలపై ఆడుకుంటూ నీటిలో దిగిన యువకుల్లో నలుగురు వరద ప్రవాహానికి గల్లంతు అయ్యారు. అందులో ఒకరు 100కు డయల్ చేయగా పోలీసులు, చుట్టుపక్కల ఉన్న స్థానికులు గమనించి ముగ్గురు యువకులు విష్ణు, మణిరత్నం, కృష్ణలను రక్షించారు. మిగతా నలుగురు ఆచూకి తెలియలేదు. పోలీసులు, రెవెన్యూ సిబ్బంది, స్థానికులు గాలింపు చర్యలు చేపట్టగా బాలు (16) అనే యువకుడి మృతదేహం లభ్యం కాగా సిపిఆర్ చేసిన ఫలితం లేకపోయింది. మిగత ముగ్గురు ప్రకాశ్ (17), చిన్న (15), తేజు (19) యువకుల ఆచూకి తెలియరాదు. ఈ ముగ్గురు కోసం పోలీసులు, రెవెన్యూ సిబ్బంది, ఫైర్ సిబ్బంది గాలింపు చర్యలు చేపడుతున్నారు. ఈ ఘటనతో వేదాంతపురంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతిచెందిన యువకుని తల్లిదండ్రులు, ఆచూకి తెలియని యువకుల తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు.

పుట్టినరోజే మృత్యుఒడిలోకి బాలు:
వేదాంతపురం అగ్రహారంలో ఒకే ఇంట్లో అన్నదమ్ములలో తమ్ముడు బాలు మృతి చెందగా, అన్న తేజు ఆచూకి తెలియరాలేదు. స్థానికులు తెలిపిన వివరాలు మేరకు మృతి చెందిన బాలుకు ఈరోజే జన్మదినం కావడం బాధాకరం. మునస్వామి రెడ్డి, మంజుల దంపతుల కుమారులు తేజు, బాలు తమ స్నేహితులతో కలిసి సరదాగా శుక్రవారం స్వర్ణముఖిలోకి ఈత కొట్టడానికి వెళ్ళారు.

మృతి చెందిన బాలుడు

ప్రమాదశాత్తు స్వర్ణముఖి ప్రవాహంలో బాలు మృతి చెందగా, తేజ ఆచూకి తెలియరాలేదు. గల్లంతయిన యువకుల కోసం గాలింపు చర్యలకు వర్షం, చీకటి ఆటంకం కావడంతో శనివారం ఉదయం గాలింపు చర్యలు చేపడతామని అధికారులు తెలిపారు. ఈ గాలింపు చర్యల్లో ఏఎస్పీ రవిమనోహరాచారి, డియస్పీ ప్రసాద్, తిరుచానూరు సిఐ సునీల్, తిరుపతిరూరల్ తహశీల్దార్ రామాంజులనాయక్, సర్పంచ్ జనార్ధన్ యాదవ్, తిరుపతిరూరల్ టిడిపి అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పులివర్తి నాని దిగ్భ్రాంతి :

సంఘటన స్థలంలో పోలీసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాని

స్వర్ణముఖి నది నుండి సురక్షితంగా బయటపడిన బాలురు

వేదాంతపురంలో చోటు చేసుకున్న సంఘటనపై ఎమ్మెల్యే పులివర్తి నాని దిగ్భ్రాంతిని వెల్లడించారు. సరదాగా ఈత కొట్టడానికి వెళ్ళిన యువత ఘటనకు గురి కావడం బాధాకరమని ఆవేదన వ్యక్తం. తల్లిదండ్రులను కడుపుకోత కోత మిగిల్చారని వాపోయారు. సంఘటన స్థలానికి చేరుకుని ఆచూకి తెలియని యువకుల ఆచూకి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. ఆచూకి కోసం డ్రోన్‌తో పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. మృతి చెందిన బాలు కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈతకెళ్లిన ఒకరు 100కు డయల్ చేయగా పోలీసులు ఇద్దరు కాపాడారని ఏఎస్పీ ఎమ్మెల్యేకి తెలిపారని తెలిపారు. ఈ దుర్ఘటన ఎలా జరిగిందనే కోణంపై దర్యాప్తు చేయాలని అధికారు లను ఎమ్మెల్యే ఆదేశించారు. విషాద సంఘటనను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్ళి, మృతి చెందిన పిల్లల కుటుంబాలకు న్యాయం చేకూరేలా చూస్తానని ఎమ్మెల్యే పులివర్తి నాని హామీ ఇచ్చారు. అదే విధంగా జిల్లా కలెక్టర్ కూడా సంఘటనా స్థలాన్ని సందర్శించి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

ఫాల్టీ పరిశ్రమకు ప్రభుత్వం అండ

- పశుసంవర్ధకశాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి సలహాలు, సూచనలు
- రైతుల శ్రమను గుర్తించి ధర నిర్ణయం - కలెక్టర్ సుమిత్‌కుమార్

ఫాల్టీ, డెయిరీ రంగ ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తున్న కలెక్టర్

చిత్తూరు, అక్టోబర్ 24 ప్రభాతవార్త: రైతులకు మేలు చేసే పరిశ్రమలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. రైతుల శ్రమను గుర్తించి ఫాల్టీ పరిశ్రమలు ధరలు నిర్ణయించి అమలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కలెక్టరేట్‌లోని సమావేశభవనంలో శుక్రవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ ఫాల్టీ రంగ రైతులు, ఫాల్టీ రంగకంపెనీ ప్రతినిధులతో జిల్లా పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఫాల్టీ రంగం రైతుల శ్రమను దృష్టిలో వుంచుకుని ధరలను అందించాలన్నారు. ఫాల్టీ రంగం ద్వారా బ్రాయిలర్ కోళ్ళు ఇచ్చే దాణ, మందులు, ఇతర సౌకర్యాలు ఎలా అందుతున్నాయో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో బృందాలుగా ఏర్పడి క్షేత్ర స్థాయిలో పర్యటించి ఫాల్టీ రంగ రైతులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి కృషి చేయాలని ఆదేశించారు. అలాగే పాడి రైతులకు మేలు కలిగేలా ఇతర రాష్ట్రాల నుండి అమూల్, శ్రీజ, మదర్ డెయిరీలు లాంటి డెయిరీ పరిశ్రమలు జిల్లాలో ఏర్పాటు అయ్యాయని, వీటి ద్వారా పోటీ మరింత పెరిగిందన్నారు. కొద్దిపాటి ఉత్పత్తితో ప్రారంభమైన అమూల్ డెయిరీ ప్రస్తుతం 1.2 లక్షల లీటర్ల మేరకు పాలను సేకరిస్తుందన్నారు. పాల సేకరణలో పోటీ పెరగడంతో రైతులకు ప్రోత్సాహక ధరలు అందుతున్నాయన్నారు. అలాగే స్థానిక డెయిరీలు సైతం పోటీని తట్టుకుని నిలవాలంటే రైతులకు ప్రోత్సాహక ధరలు అందించాలన్నారు. ధర విషయంగా ప్రభుత్వం నేరుగా జోక్యం చేసుకోదని, మెరుగైన ధరలు చెల్లించే పరిశ్రమలకు ప్రభుత్వ పరంగా అన్ని రకాల సహాయ సహకారాలు వుంటాయన్నారు. గతంలో మామిడి రైతులకు అండగా నిలిచిన మామిడి గుజ్జు పరిశ్రమలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తోందన్నారు. ఈ సమావేశంలో పశుసంవర్ధక శాఖ జెడి ఉమామహేశ్వరీ, పశుసంవర్ధకశాఖ అధికారులు డాక్టర్ అబ్దుల్ అసిఫ్, డాక్టర్ విజయ మోహన్, డాక్టర్ చంద్రశేఖర్, ఫాల్టీ హ్యాచరీస్‌కు చెందిన ప్రీమిమియం, స్నేహ, బాలాజీ, ఎస్ఆర్ కంపెనీల ప్రతినిధులు, అలాగే యాదమరి, బంగారుపాళ్యం, పలమనేరు, చిత్తూరు, ఐరాల, పూతలపట్టు మండలాల నుండి రైతులు పాల్గొన్నారు..

కన్నుల పండువగా ఆలయ...

టిడిపి, బిజెపి సభ్యుల ప్రమాణం

ప్రమాణం చేస్తున్న తెలుగుదేశం సభ్యులు

శ్రీకాళహస్తి, అక్టోబర్ 24 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి సభ్యులుగా నామినేట్ చేసిన శ్రీకాళహస్తిలోని తెలుగుదేశం సభ్యులు శుక్రవారం సాయంత్రం గురుదక్షిణామూర్తి ఆలయం ఎదురుగా ప్రమాణం చేసారు. మొదట వారు శాసన సభ్యుడు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి ఆశీర్వచనాలు తీసుకున్నారు. తెలుగుదేశం పార్టీ తరఫున వాకచర్ల గుర్రప్పశెట్టి, డి.లక్ష్మమ్మ, గాదిపాకుల గోపినాథ్‌ల చేత ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి ప్రమాణ స్వీకారం చేసారు.ఈ కార్యక్రమాలను ఆలయాధికారులు గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద ఏర్పాటు చేసారు. శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి, జిల్లా పార్టీ పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహా యాదవ్,లు హాజరయ్యారు. వారు రాగా దక్షిణగోపురం వద్ద ఆలయ ఇఓ బాపిరెడ్డి, డెప్యూటి ఇఓఎన్ఆర్ కృష్ణారెడ్డి వారి సిబ్బంది స్వాగతం పలికారు. వారితో పాటు రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్, చైర్మెన్‌గా ప్రకటించిన కొట్టే సాయి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్ రంగినేని చెంచయ్యనాయుడు, పార్టీ అధ్యక్షుడు విజయకుమార్, కాసరం రరమేష్, గంగల పూడి హరి సభ్యుల కుటుంబసభ్యులు రాగా అంగరంగ వైభవంగా ప్రమాణం చేసారు. తరువాత వారికి శాసనసభ్యుడు వేదపండితులచే ఆశీర్వచనాలు అందించి స్వామి అమ్మవార్ల చిత్రపటాలను తీర్థ ప్రసాదాలు అందించారు,

ధర్మకర్తల మండలి సభ్యురాలిగా విశాలాక్షి ప్రమాణం:

శ్రీకాళహస్తీశ్వరాలయానికి ప్రభుత్వం నామినేట్ చేసిన 16 మంది సభ్యుల్లో మొదటగా శుక్రవారం ఉదయం బిజెపికి చెందిన కోలా విశాలాక్షి భక్తి శ్రద్ధలతో గురు దక్షిణామూర్తి ఆలయం వద్ద ప్రమాణ స్వీకారం చేసారు.ఈ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి హాజర య్యారు. రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షు డు కోలా ఆనంద్ సతీమణి కోలా విశాలాక్షిని బోర్డు సభ్యురాలుగా నియమించారు. ఆమె పేరు తిధిని బట్టి శుక్రవారం ఉదయం బాగుందని ప్రమాణ స్వీకారం చేసారు. జివో జారి అయిన 30 రోజుల లోపల ప్రమాణం చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఆమె దేవుని ఎదుట ప్రమాణం చేసారు. ఆమె చేత ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి ప్రమాణం చేయించారు. శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి నాయకత్వంలో ఏర్పడ్డ బోర్డులో తనకు అవకాశం రావటం పూర్వజన్మ సుకృతమన్నారు. తనకు శివయ్య సేవ చేసే భాగ్యం కల్పించిన ఎంఎల్ఏకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌కుమార్, బాలాజి,ప్రసాద్, తెలుగుదేశం నాయకులు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు జి.విజయకుమార్, దండి రాఘవయ్య,కాసరం రమేష్, మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి,టౌన్‌బ్యాంకు చైర్మెన్ ఖాదర్‌బాషా,వాకిచర్ల గుర్రప్పశెట్టి, ఢిల్లిబాబు, చందు రాయల్,రూపేష్. కంతా రమేష్, తదితరులు హాజరయ్యారు.

ప్రమాణ స్వీకారం చేసిన కోలా విశాలాక్షి

పర్మిట్ లేని, పన్ను చెల్లించని వాహనాలపై కొరఢా

-నిబంధనలు పాటించని బస్సులపై చర్యలు -జిల్లా రవాణాశాఖ అధికారి మురళీమోహన్

తిరుపతిరవాణ,అక్టోబర్ 24ప్రభాతవార్త: కర్నూలువద్ద జరిగిన ప్రైవేట్ బస్సు ఘోరప్రమాదంతో తిరుపతి జిల్లాలో రవాణాశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. యాత్రాస్థలం తిరుపతి నుండి కూడా ప్రతిరోజూ పదులసంఖ్యలో ప్రైవేట్ ట్రావెల్ బస్సులు హైదరాబాద్, బెంగుళూరు. విజయవాడ, విశాఖపట్నం వంటి ఇతర నగరాలకు వెళ్తుంటాయి. ఇలా అనుమతులు లేని పర్మిట్‌లేని, పన్నుచెల్లించని ప్రైవేట్ బస్సులు, కాంట్రాక్ట్‌క్యారేజీ బస్సులపై కొరఢా ఝుళిపించేందుకు సిద్ధమయ్యారు. నిబంధనలు పాటించని బస్సులపట్ల ఉపేక్షించొద్దని, డ్రైవర్ల సామర్థ్యం, వేగనియంత్రణపై కఠిన చర్యలు తీసుకోవాలని తిరుపతి జిల్లా రవాణా అధికారి కొర్రపాటి మురళీమోహన్ అధికారులను ఆదేశించారు. ఈ సంవత్సరం జనవరి నుండి ఇప్పటివరకు కాంట్రాక్టు క్యారేజీ బస్సులపై 565 కేసులు నమోదుచేసి 42,95,331 రూపాయలు జరిమానా,పన్నులు వసూలుచేయడం జరిగింద న్నారు. పర్మిట్‌లేని వాహనాలపై ఎక్కువ కేసులు నమోదు చేశామన్నారు.ఈ సమావేశంలో ఎంవిఐలు వనం వెంకట సుబ్రమణ్యం, దామోదర్‌నాయుడు, మోహన్‌కుమార్, ఆంజనేయప్రసాద్, వెంకటరమణనాయక్, స్వర్ణలత పాల్గొన్నారు.

-అనుచరుడి తరపున కార్పొరేటర్ బహిరంగ క్షమాపణ

"గ్రేటర్ తిరుపతి" ప్రతిపాదనలపై వివాదం

-కార్పొరేషన్ కౌన్సిల్‌లో రౌడీయిజం

కౌన్సిల్ సమావేశంలో బాహాబాహీ

తిరుపతి,అక్టోబర్ 24ప్రభాతవార్త: తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌ను "గ్రేటర్ తిరుపతి"గా మార్చుచేసే ప్రతిపాదనలపై వివాదం చెలరేగింది. కౌన్సిల్ సమావేశం ఆరంభంలోనే వైసిపి మేయర్ డాక్టర్ ఆర్.శిరీష ప్రతిపాదించగా దానిపై కూటమిలో జనసేనపార్టీలో చేరిన కార్పొరేటర్ ఎస్‌కె బాబు గత ప్రభుత్వ హయాంలో తిరుపతిలో మాస్టర్‌ప్లాన్ రోడ్లనిర్మాణంపై విమర్శలు చేయడంతో గొడవకు కారణమైంది. ఆ విమర్శల్ని వైసిపి 3వ డివిజన్ కార్పొరేటర్ డి.గణేశ్ తనదైన శైలిలో తిప్పికొట్టి ఎదుర్కోవడంతో జనసేనపార్టీ సహించుకోలేక పోయింది. అదే సమయంలో కౌన్సిల్‌లోకి దూసుకువచ్చిన జనసేనపార్టీ కార్పొరేటర్ అనుచరుడు వైసిపి కార్పొరేటర్‌ను అడ్డుకుని దాడికి పాల్పడితోసేయడంతో పెద్ద దుమారం రేగింది. కౌన్సిల్ సమావేశం జరుగుతుండగానే కూటమికి చెందిన కొందరు కార్పొరేటర్లు ఇరువర్గాలను వారించి పరిస్థితిని సద్దుమణిచారు. శుక్రవారం ఉదయం తిరుపతి ఎస్వీయూ సెనేట్‌హాల్‌లో "గ్రేటర్ తిరుపతి"ప్రతిపాదనలపై కౌన్సిల్ ఆమోదానికి సమావేశమైంది. మేయర్ డాక్టర్ శిరీష అధ్యక్షతన వైసిపి ఎంఎల్‌సి డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం, ఎంపి డాక్టర్ గురుమూర్తి, కూటమి ఎంఎల్ఎ శ్రీనివాసులు, నగరపాలకసంస్థ కమిషనర్ మౌర్య, అధికారులు, కార్పొరేటర్లు హాజరయ్యారు. గ్రేటర్ తిరుపతి ప్రతిపాదనలకు కొందరు కూటమిపార్టీ కార్పొరేటర్లు,వైసిపి పార్టీ కార్పొరేటర్లు కూడా సుముఖత చూపారు. అయితే దీనిపై చర్చ మొదలవగానే వైసిపి కార్పొరేటర్ గణేశ్‌పై దాడితో పక్కదారిపట్టింది. అసలు సభ్యుడే కాని వ్యక్తిని సమావేశానికి ఎలా రానిచ్చారని ఎంపి గురుమూర్తి ప్రశ్నించారు. తిరుపతిని గ్రేటర్‌గా మార్చాలని ,మరింత అభివృద్ధిచేయాలని సిఎం చంద్రబాబునాయుడు కూడా సంకల్పించారని కూటమిపార్టీల కార్పొరేటర్లు తెలిపారు. శ్రీకాళహస్తినియోజకవర్గంలోని రేణిగుంట, చంద్రగిరి నియోజవర్గంలో తిరుపతి రూరల్, చంద్రగిరి మండలాలుకు చెందిన 60కిపైగా పంచాయతీలను తిరుపతి గ్రేటర్ కార్పొరేషన్‌లో విలీనం చేయాలని ప్రతిపాదన అజెండాను ముందుకు తెచ్చారు. అయితే చంద్రగిరి ఎమ్మెల్యే నాని అభ్యంతరంతో గ్రేటర్ తిరుపతి ప్రతిపాదనలు తీసుకువచ్చిన కూటమిపార్టీనే అడ్డుకునేందుకు ప్రయత్నించింది. ఇదే సమయంలో జనసేనపార్టీ కార్యకర్త లోపలకు దూసూకువచ్చి వైసిపి గణేశ్‌పై దాడితో పెద్ద ఎత్తున ఆందోళనతో నిరసనలు వ్యక్తమయ్యాయి. కాగా అజెండాలోని పలువురు సీనియర్ అసిస్టెంట్‌లకు సూపరింటెండెంట్‌లుగా పదోన్నతులు కల్పించడం, జూనియర్ అసిస్టెంట్‌లను సీనియర్ అసిస్టెంట్‌లుగా పదోన్నతులపై అర్హతలు,పలు అభివృద్ధి పనులుకు ఆమోదం తెలపడంతో సమావేశం ముగిసింది.

ఈ నెల 27వ తేదీన...

శిక్షను ఖరారు చేయనున్న కోర్టు

మేయర్ కఠారి అనురాధ దంపతుల హత్య కేసులో 5 మంది దోషులు

- మిగిలిన 18 మందిపై కేసు కొట్టివేత- ఉత్కంఠత నడుమ కోర్టు తీర్పు వెల్లడి

చిత్తూరు, అక్టోబర్ 24 ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కల్గించిన అప్పటి మేయర్ కఠారి అనురాధ, ఆమె భర్త కఠారి మోహన్‌ల హత్య కేసు తీర్పును శుక్రవారం చిత్తూరు 6వ అదనపు జిల్లా జడ్జి కోర్టు వెలువరించింది. ఈ కేసులో మొత్తం 23 మంది నిందితులు వుండగా వీరిలో ఐదు మందిపై నేరం రుజువు కావడంతో వారిని సత్వరం జ్యుడిషియల్ కస్టడీలోకి తీసుకోవాలని కోర్టు ఆదేశించింది. మిగిలిన 18 మందిపై కేసును కోర్టు కొట్టివేసింది. నేరం రుజువైన ఐదు మంది నిందితులకు కోర్టు ఈ నెల 27వ తేదీన శిక్ష ఖరారు చేయనుంది. చిత్తూరు మేయర్ కఠారి అనురాధ, ఆమె భర్త కఠారి మోహన్‌లు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో వుండగానే 2015 నవంబర్ 17వ తేదీన దారుణంగా హత్యకు గురయ్యారు. అప్పట్లో మేయర్ దంపతుల హత్య రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కల్గించింది. మేయర్ దంపతులను మేయర్ మేనల్లుడు చంద్రశేఖర్ అలియాస్ చింటూ నేతృత్వంలోనే హత్య జరిగిందని పోలీసుల విచారణలో తేలింది. ఈ మేరకు చంద్రశేఖర్ అలియాస్ చింటూ, వెంకటాచలపతి, జయప్రకాష్‌రెడ్డి, మంజునాథ్, వెంకటేష్‌లతో పాటు మరో 18 మందిపై చిత్తూరు వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఈ మేరకు పోలీసులు ఈ కేసులోని నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఆపై 2016 ఫిబ్రవరి 18వ తేదీన ఈ కేసుకు సంబంధించిన చార్జీషీటును పోలీసులు కోర్టులో దాఖలు చేశారు. ఈ కేసులో పోలీసులు చార్జీషీటు దాఖలు చేయడంతో జైలులో వున్న ఒకక్కొ నిందితుడు బెయిల్‌పై విడుదల అయ్యారు. ఈ క్రమంలో కోర్టు ఇప్పటి వరకు ఇద్దరికి బెయిల్ మంజూరు చేయకపోవడంతో వారు మాత్రం జైలులో వున్నారు. మిగిలిన వారిలో ఒకరు ఈ కేసుతో సంబంధం లేదని నిరూపణ కావడంతో విడుదల కాగా మరొక నిందితుడు మృతి చెందాడు. ఈ క్రమంలో మేయర్ దంపతుల హత్య కేసును సుదీర్ఘంగా విచారించిన కోర్టు తుది తీర్పును శుక్రవారం వెలువరించింది. ఈ మేరకు ఈ కేసులో ప్రధాన నిందితులుగా వున్న చంద్రశేఖర్ అలియాస్ చింటూ, వెంకటాచలపతి, జయప్రకాష్‌రెడ్డి, మంజునాథ్, వెంకటేష్‌లను దోషులుగా నిర్ధారించి వీరిని సత్వరం జ్యుడీషియల్ కస్టడీలోకి తీసుకోవాలని కోర్టు ఆదేశించింది. వీరికి ఈ నెల 27వ తేదీన శిక్షను కోర్టు ఖరారు చేయనుంది. మేయర్ దంపతుల హత్య కేసు తీర్పు శుక్రవారం వెల్లడి కానుండటంతో చిత్తూరు నగర పరిధిలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పక్కా భద్రతా ఏర్పాటు చేపట్టారు. అప్పటి దివంగత మేయర్ కఠారి అనురాధ కోడలు ప్రస్తుత చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత ఇంటి వద్ద, మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం నాయకుడు సికె బాబు ఇళ్ళ వద్ద పోలీసులు గట్టి భద్రతా ఏర్పాటు చేశారు.

ఏడేళ్ల పాటు గేట్లు ఎత్తే అదృష్టం : ఎమ్మెల్యే కోనేటి

పిచ్చాటూరు, అక్టోబర్ 24 ప్రభాతవార్త: గత ఏడేళ్లుగా అరణియార్ పూర్తి స్థాయిలో నుండి అధిక వరద నీటిని గేట్ల ద్వారా విడుదల చేసే భాగ్యం కలగడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం భావోద్వేగంతో అన్నారు. భారీ వర్షాలకు ప్రాజెక్టు నీటి మట్టం 28.5 అడుగులకు చేరుకోవడం, జలాశయంపై నుండి సుమారు 600 క్యూసెక్కుల వరద నీరు వస్తున్న నేపథ్యంలో శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గేట్లు వద్దకు చేరుకున్నారు. అరణియార్ అధునాతన స్పిల్ వే గేట్లకు, గంగా దేవికి ఎమ్మెల్యే ఆదిమూలం వేద పండితుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రెండు గేట్లు పైకెత్తి అధిక నీరు విడుదల చేశారు. ప్రతి ఏటా అన్నీ చెరువులతో పాటు పెద్ద ప్రాజెక్టులైనా ఆరణియార్, కాలంగి పూర్తి స్థాయిలో నిండి గేట్లు ఎత్తడం సంతోషంగా ఉందన్నారు. నింద్ర, విజయపురం మండలాలకు ఈ జలాశయం నుండి పైలెట్ ప్రాజెక్టు ద్వారా త్రాగునీరు సరఫరా అవుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు అభివృద్ధికి జైకా నిధులు రూ.35 కోట్లు మంజూరు చేసి ఆధునికీకరణ పనులు ప్రారంభించామని, సుమారు రూ.2.5 కోట్లు తుడా నిధులతో వ్యూ టవర్, చిల్డ్రన్స్ పార్క్, బోటింగ్ వంటి అతను సదుపాయాలతో పర్యాటక అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ డి ఇలంగోవన్ రెడ్డి, ఆరణియార్ ఆయకట్టు చైర్మన్ రవి రెడ్డి, ఇరిగేషన్ డిఈ శ్రీనివాసులు, ఏఈఈ ధరణి కుమార్, ఎంపీడీఓ మహమ్మద్ రఫీ, ఎంఈఓలు హేమమాలిని, యుగంధర్ రాజు, విద్యుత్‌శాఖ ఏఈ సుబ్రమణ్యం, తెలుగుదేశం పార్టీ నాయకులు పద్దు రాజు, వాసురెడ్డి, భక్తారెడ్డీ, సుమాంజలి, వెంకటరత్నం నాయుడు, నాగలాపురం మండలం నాయకులు రాజమాణిక్యం, మురళి, ఎస్.ఎం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సబ్ రిజిస్టార్ కార్యాలయ సబార్డినేట్ సస్పెండ్

రేణిగుంట అక్టోబర్ 24 ప్రభాతవార్త: రేణిగుంట సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సబార్డినేట్ గా విధులు నిర్వహిస్తున్న తిరుమలేశును సస్పెండ్ చేసినట్లు తిరుపతి జిల్లా రిజిస్టార్ రామ్ కుమార్ శుక్రవారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. సబ్ రిజిస్టర్ కార్యాలయం లో జరుగుతున్న అవినీతిపై గత కొద్ది రోజులుగా గందరగోళ పరిస్థితి నెలకొంది. అనధికారికంగా మీడియాని ఉద్దేశించి మాట్లాడడం సబ్ రిజిస్టార్‌పై బహిరంగ అవినీతి ఆరోపణలు చేయడం తదితర అంశాలు, విచారణ జరుగుతుండగా విచారణ అధికారి ముందు క్రమశిక్షణ రహిత్యంగా ప్రవర్తించడం వల్ల శాఖ పరువు పోయిందని భావించిన అధికారులు తిరుమలేష్‌పై క్రమశిక్షణ చర్యల్లో భాగంగా సస్పెన్షన్ వేటు వేశారు. గత కొద్దిరోజుల క్రితం జరిగిన సబ్ రిజిస్టర్ కార్యాలయ లేఖరులుగా చెప్పుకుంటున్న వారు తిరుమలేష్ పై తీవ్ర అభ్యంతర వ్యక్తం చేస్తూ మీడియా ముందుకు వచ్చారు. ఈ క్రమంలో లేఖరుల ఆవేదనను వార్త రూపంలో వార్త దినపత్రిక అధికారులు, ప్రజల దృష్టికి తీసుకెళ్లిన విషయాన్ని ఈ సందర్భంగా గమనించాల్సిన ఆవశ్యకత ఉ

మున్సిపల్‌ఛైర్మన్‌చే రోడ్డు మరమ్మతులు

కుప్పం, అక్టోబర్ 24 ప్రభాతవార్త : స్థానిక ఐదవ వార్డుతంబిగానిపల్లివద్ద ఉన్న రోడ్డును శుక్రవారం మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్ మరమ్మత్తులు చేయించారు. గత మూడు రోజులుగా కురిసిన వర్షంతో గ్రామానికివెళ్లే రోడ్డులో వర్షపునీరుచేరి బురదమయంగా మారింది. నీరుకూడా రోడ్డుపైనిల్వ ఉండడంతో వెంటనే ఛైర్మన్ స్పందించి జెసిబి సాయంతో రోడ్డు మరమ్మతులుచేయించడంతో పాటు రోడ్డు పక్కన నీరు వెళ్లేలా పనులు చేయించారు.

యుద్ధప్రాతిపదికన మేజర్ డ్రైన్లు శుభ్రం : కమీషనర్

కుప్పరే,అక్టోబర్ 24 ప్రభాతవార్త :

సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం కుప్పం పురపాలక సంఘం పరిధిలో యుద్ధ ప్రాతిపదికన మురుగునీటి కాలువలు శుభ్రం చేయిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు తెలిపారు. పారిశుధ్య కార్మికులచే రోజూ మున్సిపాలిటీలో వివిధ ప్రాంతాల్లో ఉన్న డ్రైనేజీలనుశుభ్రం చేయిస్తున్నట్లు తెలిపారు. అన్ని ప్రధాన మురుగునీటి కాలువల్లో ఉన్న చెత్త చెదారాలు, వ్యర్థాలను పూర్తిగా తొలగించనున్నట్లు తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబల కుండా తాగునీటిని క్లోరినేషన్ చేయించడంతో పాటు కాలువల్లో బ్లీచింగ్, మలాథియాన్ పిచికారీ చేస్తున్నట్లు తెలిపారు.

శ్రీప్రియ నర్సింగ్‌హోంచే ఉచిత వైద్య శిబిరం

కుప్పం,అక్టోబర్ 24 ప్రభాతవార్త:



కుప్పంలోని శ్రీప్రియ నర్సింగ్‌హోం అధ్వర్యంలో ఈనెల 26వతేది మండలంలోని పైచెక్కునత్తం గ్రామంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి ఛైర్మన్ సుధీర్ తెలిపారు. జనరల్ సర్జరీ, జనరల్ మెడిసిన్, ఆర్థోఫిడిక్స్, గైనకాలజీ, పీడియాట్రిక్స్ విభాగాలకు సంబంధించిన వైద్య నిపుణులు ఈ శిబిరంకు హాజరవుతారన్నారు. చెక్కునత్తం, పరిసర ప్రాంతాల ప్రజలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎమ్మెల్సీ భరత్‌చే ప్రజా ఉద్యమం పోస్టర్ల ఆవిష్కరణ

కుప్పం, అక్టోబర్ 24 ప్రభాతవార్త :

వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఈనెల 28న వైఎస్సార్సీపి నిర్వహించే ప్రజా ఉద్యమం పోస్టర్లను శుక్రవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్సీ భరత్ ఆవిష్కరించారు. ఈనెల 28న రాష్ట్ర వ్యాప్తంగా అన్నినియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందని సంబంధిత అధికారులకు వినతిపత్రాలు అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర యూత్ విభాగం కార్యదర్శిభాగ్యరాజ్, కౌన్సిలర్లు మోహన్‌రాం, మునిరాజు, నాగరాజు, మణి, విజయ్‌కుమార్, నేతలు మూర్తి, శివ, అజయ్, నరేష్,మురళి,అవినాష్ పాల్గొన్నారు.

28న శాంతిపురం మండల మీట్

శాంతిపురం, అక్టోబర్24 ప్రభాతవార్త: శాంతిపురం మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఈనెల 28వతేది ఉదయం 10.30గంటలకు మండల కార్యాలయ ంలో నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఒ పిఆర్‌కుమార్ తెలిపారు. సమావేశానికి సభ్యులు, అన్నిశాఖలఅధికారులుతప్పక హాజరు కావాలని కోరారు.

కార్యకర్తలే వైకాపాకు కొండంత బలం

శాంతిపురం,అక్టోబర్ 24 ప్రభాతవార్త : వైకాపాకు కార్యకర్తలే కొండంత బలం అని జిల్లా వైకాపా ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రాళ్లబూదుగూరు, సి. బండపల్లి, 121 పెద్దూరు పంచాయతీల్లో నూతన గ్రామ కమిటీలను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన కమిటీలు పార్టీ అధినేత వైఎస్‌జగన్ ఆదేశాల మేరకు పార్టీ అభివృద్ధి కోసం పనిచేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ రెస్కో ఛైర్మన్ చక్రపాణిరెడ్డి, మండల కన్వీనర్ దండపాణి, విజయ్‌కుమార్,చలపతి,నిసార్, నాగరాజు, శ్రీరాములు, మురుగేష్ పాల్గొన్నారు.

నాదెండ్లను కలిసిన పుంగనూరు జనసేన పార్టీ శ్రేణులు

పుంగనూరు, అక్టోబర్ 24 ప్రభాతవార్త : ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మూడు రోజుల పర్యటనలో భాగంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ చిన్నరాయల్ స్వాగతించారు. శుక్రవారం తిరుపతికి వచ్చిన మంత్రిని విమానాశ్రయంలో కలిశారు. పద్మావతి గెస్ట్ హౌస్ నందు పుంగనూరు జనసేన శ్రేణులు చిన్న రాయల్ ఆధ్వర్యంలో మంత్రిని మర్యాదపూర్వకంగాకలిశారు. చిన్న రాయల్ మాట్లాడుతూ పుంగనూరు నియోజకవర్గం అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి పగడాల రమణ, నియోజక వర్గ నాయకుడు కోలా సోమశేఖర్, పుంగనూరు మండల అధ్యక్షుడు గాజుల నరేష్, సుబ్బు , వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మురళి, రెడ్డీ శివ, మండల అధ్యక్షులు భూషణ్ రాయల్, చరణ్, దీపా మోహన్, నాయకులు హిమవంత్, మునికృష్ణ, నవీన్, రాయల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్‌చే గుడివంక ఆలయం పరిశీలన

గుడుపల్లె,అక్టోబర్ 24 ప్రభాతవార్త:

మండలంలోని గుడివంక శ్రీసుబ్రమణ్య స్వామి ఆలయాన్ని ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్ పరిశీలించారు. సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో ఈఆలయ అభివృద్ధికి 3.49కోట్ల నిధులు మంజూరుకాగా అభివృద్ధి పనులను ఇటీవలే ప్రారంభించారు. కార్యక్రమంలో కన్వీనర్ ఆర్.చంద్రశేఖర్, టిడిపి మండల అధ్యక్షుడు సుబ్బు, కడ సభ్యుడు వెంకటేష్, నేతలుహేమాంబర గౌడు, బాబు, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

ఉపాధికూలీలు ఇ-కెవైసి తప్పక చేయించుకోవాలి

శాంతిపురం,అక్టోబర్ 24 ప్రభాతవార్త ఉపాధిహామీ పథకంలోపనిచేస్తున్నకూలీలు తప్పక ఇ -కెవైసి చేయించుకోవాలని ఎంపిడిఒ పిఆర్ కుమార్ కోరారు. మండలంలోని బిఎం గొల్లపల్లిలో ఆయన ఉపాధి కూలీల ఇ- కెవైసి ప్రక్రియ పరిశీలించారు. కార్యక్రమంలో సిబ్బంది శంకరప్ప, బాలకృష్ణ పాల్గొన్నారు.

పల్లికుప్పంలో ఉచిత రక్త పరీక్షల శిబిరం

రామకుప్పం,అక్టోబర్ 24 ప్రభాతవార్త: సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో గ్రామాల్లో ప్రజలకు ఉచిత రక్త పరీక్షల శిబిరాలు జరుపుతున్న విషయం విదితమే. శుక్రవారం పల్లికుప్పం గ్రామంలో ఈ శిబిరాన్ని నిర్వహించి ముప్పై మంది నుంచి రక్త నమూనాలు సేకరించారు. కార్యక్రమంలో నేతలు ఆనందరెడ్డి,విశ్వనాథ్,చంద్రారెడ్డి,అప్పాల,మురళి,కృష్ణ,ప్రసాద్,సిబ్బందిబాలు,రాధ,శ్రావణి,సంధ్యపాల్గొన్నారు.

టెక్నాలజీతోనే యువతకు భవిష్యత్తు : మాజీ

రామకుప్పం,అక్టోబర్ 24 ప్రభాతవార్త: రాష్ట్రానికి గూగుల్‌సంస్థ రావడంతో యువతకు మంచి భవిష్యత్తు ఉంటుందని మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులుపేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మంత్రి నారా లోకేష్ కృషితో విశాఖకు గూగుల్ సంస్థ వచ్చే వైకాపా ఆ క్రెడిట్ కొట్టేందుకుకుట్ర చేస్తోందన్నారు. గూగుల్‌ను అడ్డుకునేందుకు అనేక కుట్రలు చేస్తున్నారన్నారు. రాష్ట్రానికి ఐటి సంస్థలు వచ్చేలా సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ కృషి చేస్తున్నారన్నారు.

పశువైద్యశాలల్లో రైతులకు

వి.కోట,అక్టోబర్ 24 ప్రభాతవార్త: మండలంలో ప్రభుత్వ పశువైద్యులులేక రైతులకుతిప్పలు తప్పడం లేదు. వి.కోట మండలం పాల ఉత్పత్తిలో మొదటి స్థానంలో ఉంది.అయితే ఇక్కడ పశువులకు ఏదేని జబ్బులుచేస్తే చికిత్స చేసేందుకు వైద్యులు మాత్రం లేరు. మండలంలో గోనమాకులపల్లి, ముదరం దొడ్డి, బండపల్లి గ్రామాల్లో పశువైద్యశాలలు ఉన్నాయి. అయితే మూడేళ్లుగా పశువైద్యాధికారి పోస్టు భర్తీ కాలేదు. ఇదివరకు ఉన్న ఓ అధికారి డెప్యుటేషన్‌పై వెళ్లిపోయారు. ఇన్‌చార్జ్ వైద్యుడ్నినియమించి అదనపు బాధ్య తలుఅప్పగించారు. అయితే ఏదేని అత్యవసర వేళల్లో రైతులు పక్క మండలాలకు వెళ్లాల్సి వస్తోంది. పశుసహాయకులుకూడా అందుబాటులో ఉండడం లేదని రైతులువాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించాలని రైతులు కోరుతున్నారు.

విద్యార్థులకు ఆధార్ ప్రత్యేక శిబిరాలు

పెద్దపంజాణి, అక్టోబర్ 24 ప్రభాతవార్త : ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలో ఈనెల 30 వతేది వరకు విద్యార్థుల కోసం ఆధార్ ప్రత్యేక శిబిరాలు నిర్వహి స్తున్నట్లు ఎంపిడిఒ బాలాజీ, ఎంఇఒ బాలాజీ తెలిపారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలో ఆధార్ శిబిరాన్ని పరిశీలిం

మహేశ్వరపురం రోడ్డు బాగు చేయండి

వెదురుకుప్పం, అక్టోబర్ 24 ప్రభాతవార్త : మండలంలోని బ్రాహ్మణపల్లె పంచాయితీ పరిధిలోని మహేశ్వరపురం రోడ్డు వర్షంకు కోట్టుకు పోయిందని బాగు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. వారి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గత మూడు రోజులుగా ఎండతెరిపిలేకుండ కురిసిన వర్షాలకు మహేశ్వరపురం రోడ్డుపై పెద్ద స్థాయిలో వర్షపునీరు ప్రవహించడంతో రోడ్డు మధ్యలో కోతకు గురై ప్రయాణించడంకు వీలుపడనంతగా కోట్టుకు పోయిం దన్నారు. ఇప్పటికి రోడ్డు మధ్య భాగంలో నీరు వాగులా ప్రవహిస్తుందన్నారు. దీంతో గ్రామస్థులకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతు చర్యలు చేపట్టి మహేశ్వరపురం గ్రామ ప్రజలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

వర్షాలకు కూలిన పూరిపాక

వెదురుకుప్పం, అక్టోబర్ 24 ప్రభాతవార్త : వాయుగుండం ప్రభావంతో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షంకు యనమలమంద దళితవాడకు చెందిన ఓ మహిళ పూరిపాక కూలిపోయిందని తెలిపారు. యనమలమంద పంచాయితీ యనమలమంద దళితవాడకు చెందిన భారతి నివాసం ఉన్న పూరిపాక భారీ వర్షాలకు కూలిపోయిందని చెప్పారు. ప్రభుత్వ అధికారులు స్పందించి భారతి కుటుంబం ఆదుకోవాలని కోరుతున్నారు.

బొమ్మయ్యపల్లె రెడ్డి చెరువు సప్లై ఛానల్‌కు గండి



వెదురుకుప్పం, అక్టోబర్ 24 ప్రభాతవార్త : మండలంలోని బొమ్మయ్యపల్లె పంచాయితీ పరిధిలోని రెడ్డి చెరువు సప్లై ఛానల్‌కు గండి పడిందని గ్రామస్థులు తెలిపారు. బంగాళాఖాతంలో ఏర్పాడిన అల్పపీడనం కారణంగా గత మూడు రోజుల పాటు కురిసిన భారీ వర్షాలకు రెడ్డి చెరువు నిండి మొరవ పారడంతో సప్లై ఛానల్‌కు గండిపడటంతో నీరు ఉధృతిగా ప్రవహిం చడంతో మామిడి తోటల పై పొంగి ప్రవహించడంతో మామిడి చెట్లు దెబ్బతిన్నాయని మామిడి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గండిపడి నీటి వేగం అధికంగా మామిడి తోటల పై పడటంతో ఇసుక మేటలు వేయడంతో మామిడి చెట్లు దెబ్బతిన్నాయని ఆందోళన చెందుతున్నారు. వెంటనే ఇరిగేషన్ అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

చల్లారామచద్రారెడ్డిపై వస్తున్న ఆరోపణలు అన్నీ కల్పితాలే

కల్లూరు, అక్టోబర్ 24 ప్రభాతవార్త:

పుంగనూరు తెలుగుదేశం ఇన్చార్జి, యంగ్ డైనమిక్ లీడర్ చల్లా రామచంద్రారెడ్డిపై వచ్చిన నిందలు కేవలం కల్పితాలని పోసంవారిపల్లి పంచాయితీకి చెందిన టీడీపీ నాయకులు, వాటర్ షెడ్ ఛైర్మెన్ ప్రభాకర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ పుంగనూరు టీడీపీ ఇన్చార్జి ఆయన అయిన తరువాత టీడీపీ కార్యకర్తలకు అండ బలం పెరిగిందని, అందరని పేరుపేరునా పిలిచే తత్వం కలిగిన వ్యక్తి అన్నారు. ఆయనపై వస్తున్న ఆరోపణలు అన్నీ అపోహలు, కల్పితాలు మాత్రమేనని తెలియచేశారు.

ది బ్రెయిన్ సినిమా షూటింగ్ ప్రారంభం

పూతలపట్టు, అక్టోబర్ 24 ప్రభాతవార్త:

ఐరాల మండలంలోని పాటూరు సంత గేటు సమీపంలోని శ్రీ కాలభైరవ దేవాలయంలో శుక్రవారం సినిమా షూటింగును చిత్రీకరించారు. పాటూరు గ్రామానికి చెందిన నిర్మాత జయచంద్ర నాయుడు ఎండ్లూరి ఎంటర్టైన్మెంట్ పథకంపై హీరో అజయ్, కర్ణాటక కు చెందిన తన్వికను హీరోయిన్లుగా పెట్టి సినిమా షూటింగును తీస్తున్నారు. సన్నివేశాన్ని ది బ్రెయిన్ సినిమా డైరెక్టర్ అశ్విన్ కామరాజ్ కొప్పాల మొదటి షార్ట్ ను ప్రొడక్షన్ నెంబర్ వన్ సినిమా కాలభైరవ దేవాలయంలో షార్ట్ ఓకే చేశారు. అనంతరం పూతలపట్టు మండలం పేటమిట్ట గ్రామంలో ఉన్న శ్రీ రాములవారి గుడిలో సన్నివేశాలను చిత్రీకరించారు. ఈ సినిమాకి సంబంధించి కథ, నిర్మాత జయ చంద్రనాయుడు తన తల్లి కళావతి ఎంటర్టైన్మెంట్ బ్యానర్‌పై చిత్రీకరిస్తున్నట్లు తెలిపారు. ఈ సినిమాకి స్క్రీన్ ప్లే, డైరెక్టర్‌గా అశ్విన్ కామరాజ్ కొప్పాల, మాటలు ఉమాశంకర్, ఫైట్ మాస్టర్ హరి, సంగీతం ఎంఎల్ రాజులు అని తెలిపారు. ఇక్కడ సినిమా షూటింగ్ పూర్తయిన వెంటనే మధ్యప్రదేశ్‌లో ముఖ్య సన్నివేశాలు చిత్రీకరిస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు

సదం అక్టోబర్ 24 ప్రభాత వార్త

జాతీయ అందత్వ నివారణ కార్యక్రమం లో భాగంగా డిస్టిక్ బ్లైండ్ కంట్రోల్ సొసైటీ ద్వారా శుక్రవారం సదంలోనీ ఎం జె పి గురుకుల పాఠశాల మరియు కళాశాలలో 5 తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులందరికీ ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా కళ్ళజోడు అందజేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆప్తాలమిక్ ఆఫీసర్ నరసింహులు, హెల్త్ సూపర్వైజర్ నీలకంఠ, గురుకుల పాఠశాల హెల్త్ టీచర్ అసరఫ్ అలీ ఖాన్ వైద్య సిబ్బంది రషీద్,కళ్యాణి, సుబ్బలక్ష్మి,రమణమ్మ మరియు గురుకుల పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలకు అసౌకర్యంగా రైల్వే అండర్ పాస్‌లో నీళ్లు

సదుం,అక్టోబర్ 24 ప్రభాతవార్త:

మండల పరిధిలో కురుస్తున్న వర్షాలకు ఊటపల్లి పంచాయతీలోని రైల్వే అండర పాస్ బ్రిడ్జి కింద నీళ్లు నిలిచి ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా ఉంది. సదుం మండలంలోని ఊటిపల్లి పంచాయతీ వద్ద తిరుపతి మదనపల్లె రైల్వే రహదారు ఉంది. ఈ రహదారికి రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మించారు. దీని కింద నుంచి పలు పల్లెలకు రహదారీ ఉంది. సదుం కలికిరి మార్గం లోని పాలమంద నుంచి మదనపల్లి తిరుపతి మార్గం లోకి 7 కిలోమీటర్ల తారు రోడ్డు ఉంది.ప్రజలు వెళ్ళాలంటే వర్షాలు ఎక్కువ కావడంతో ఈ బ్రిడ్జి కింద నీరు చేరి అసౌకర్యం గా తయారైంది.

బయోమెట్రిక్ అప్డేట్ కార్యక్రమాలు

సోమల, అక్టోబర్ 24 ప్రభాతవార్త :

పాఠశాలలందు 1 15 సంవత్సరాల మధ్య గల పిల్లలకు మధ్య గల పిల్లలకు పాఠశాలల నుండే ఆధార్ బయోమెట్రిక్ అప్డేట్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కందూరు పంచాయతీ కార్యదర్శి జై శంకర్ తెలిపారు. కందూరులో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని శుక్రవారం వారు ప్రారంభించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు తాము విద్యార్థులకు ఇబ్బందులు పడకుండా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ పాఠశాల సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

దుబాయ్‌లో సిఎంను కలసిన కుప్పం యువతి



కుప్పం,అక్టోబర్ 24 ప్రభాతవార్త: మూడు రోజుల దుబాయ్ పర్యటనలో ఉన్న సిఎం చంద్రబాబు నాయుడును దుబాయ్‌లో కుప్పంకుచెందిన యువతి మర్యాద పూర్వకంగా కలిసింది.శాంతిపురం మండలంకుచెందిన తెదేపా సీనియర్‌నేత ఉయ్యాల జయరాంరెడ్డి కుమార్తె దుబాయ్‌లో ఉద్యోగ రీత్యా పనిచేస్తున్న విజెలావణ్యరెడ్డి సిఎంను కలిశారు. కుప్పం నుంచి వచ్చి దుబాయ్‌లో ఉద్యోగం చేయడం పట్ల ఆమెను అభినందించారు.

పేదల ఆరోగ్యంపై సిఎం చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ : కంచర్ల

కుప్పం, అక్టోబర్ 24 ప్రభాతవార్త :

కుప్పం నియోజకవర్గంలో ఉన్న పేదల ఆరోగ్యం పట్ల సిఎం చంద్రబాబునాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపుతు న్నారని ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నంతో కలసి ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎంఆర్ఎఫ్) కింద మంజూరైన 1.60కోట్ల రూపాయల చెక్కులను బాధితులకు అందజేశారు. కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం, ఎఎంసి ఛైర్మన్ జిఎం రాజు, కడ పిఎసి సభ్యుడు రాజ్‌కుమార్, పార్టీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్,రాజగోపాల్, ఉదయ్,సుబ్బు, కౌన్సిలర్లు జిమ్‌దాము, సోము,సురేష్, గణపతి, మాజీ ఎఎంసి ఛైర్మన్‌సత్యేంద్రశేఖర్, స్థానికనేతలు పాల్గొన్నారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

గంగా భవానీకి రాహుకాలాభిషేకం

బోయకొండ(చౌడేపల్లి), అక్టోబర్ 24 ప్రభాతవార్త:

శక్తిస్వరూపిణీ బోయకొండ గంగమ్మకు రాహుకాలాభిషేకాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయాన్నే అమ్మవారికి విశేషాభిషేకం, అలంకరణగావించారు. రాహుకాల సమయంలో దంపతుల సమక్షంలో వేద ఆలయ అర్చకులు, పండితులు గోవర్ధనశర్మల ఆధ్వర్యంలో జరిగిన అభిషేకం భక్తులను అలరించింది. అనంతరం పాత కళ్యాణకట్ట భవనంలో అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేసారు. పలమనేరు నవీన్‌కుమార్ అతని మిత్రబృందం అన్నదానానికి కూరగాయలను విరాళంగా అందించారు. ఆలయ ఇఓ, ఉపకమీషనర్ ఏకాంబరం, అర్చక, అధికార, సిబ్బంది సేవలందించారు.

మంత్రి నాదెండ్లను కలసిన జనసేన నాయకులు

చౌడేపల్లి, అక్టోబర్ 24 ప్రభాతవార్త:

రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను పుంగనూరు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కలిశారు. తిరుపతిలోని పద్మావతి వసతి గృహంలో ఆయన్ను కలసి పుంగనూరు నియోజకవర్గ పరిస్థితులను వివరించారు. అదే విధంగా ప్రత్యేక పరిస్థితులున్న పుంగనూరుపై శ్రద్ధ తీసుకొంటాననీ, గ్రామస్థాయి నుంచి మరింత దృఢంగా చేయడగానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారన్నారు. నియోజకవర్గ, మండల నాయకులు కోలా సోమశేఖర్, సిరివేలు చిన్నారాయల్, పిఎసిఎస్ ఛేర్మన్ పగడాల రమణరాయల్, నరేష్‌రాయల్, కుమార్‌రాయల్, సుబ్రమణ్యం, భూషణ్‌రాయల్, గందోడి చరణ్‌రాయల్, దీప మోహన్, తదితరులు మంత్రిని కలసినవారిలో వున్నారు.

గోబర్ధన్‌గ్యాస్ తయారీకి స్థల పరిశీలన

బోయకొండ(చౌడేపల్లి), అక్టోబర్ 24 ప్రభాతవార్త:

శక్తిక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానం వద్ద గోబర్ధన్‌గ్యాస్ తయారీకేంద్రం ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ ఆధ్వర్యంలో అధికారులు కొండకింద గంగాపురంలోని గోశాలను పర్యవేక్షించారు. గోబర్ధన్‌గ్యాస్ ప్లాంట్ ఏర్పాటుకు అనుకూలమైన స్థలాన్ని గుర్తించారు. స్వచ్ఛాంధ్ర డిపిఆర్‌సి హరిప్రసాద్‌రెడ్డి, ఎంపిడిఒ లీలామాధవి, ఇఒఆర్డీ కృష్ణవేణి, పంచాయతీ అధికారులు, బోయకొండ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కార్యాలయంలో వినతుల స్వీకరణ

చిత్తూరురూరల్, అక్టోబరు 24 ప్రభాతవార్త:

ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ కార్యాలయం ప్రజాదర్బార్ నందు శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో నగర మేయర్ అముద, ఎంఈ వెంకటరామిరెడ్డి, గుడిపాల ఎంపిడివో శిరీష, చిత్తూరు రూరల్ ఎంపిడివో శ్రీనివాసులు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. చిత్తూరు అర్బన్, గుడిపాల, చిత్తూరురూరల్ మండలాలకు చెందిన పలువురు హౌసింగ్, రెవిన్యూ, మున్సిపల్ శాఖలకు సంబంధించి 12 వినతులు సమర్పించగా, అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకొన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఈ శ్రీధర్, మున్సిపల్ డిఈ వెంకటరమణ, నగర మహిళా అధ్యక్షురాలు నళిని, తెదేపా నాయకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యపు నీడలో ట్రాన్స్‌కో అధికారులు

పూతలపట్టు, అక్టోబర్ 24 ప్రభాతవార్త:

పూతలపట్టు మండలం పోలవరం పంచాయతీ సచివాలయానికి కూతవేటు దూరంలో చెరువు కట్ట పైన విద్యుత్ స్తంభాలు ఇటీవల కురుస్తున్న తుఫానుల కారణంగా విద్యుత్ స్తంభాలు నేలకు ఒరిగి కరెంటు తీగలు ఎప్పుడు ప్రజల పైన పడతాయో జంతు జీవరాసులు పైన ఎప్పుడు పడతాయో అని ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. ప్రమాదం జరిగితే తప్ప ట్రాన్స్కో అధికారులు పట్టించుకోరా అంటూ స్థానిక పంచాయతీ ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒరిగి ఉన్న విద్యుత్ స్తంభాలను పూర్తిస్థాయిలో పునరుద్ధరణ పనులు చేపట్టి ప్రజలకు మరియు జంతు జీవరాసులకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోగలరని పోలవరం పంచాయతీ ప్రజలు ట్రాన్స్కో అధికారులను కోరుకుంటున్నారు.

గంగమ్మగుడి పాలక వర్గం ప్రమాణ స్వీకారం

పలమనేరు టౌన్, అక్టోబర్ 24 ప్రభాతవార్త:

పలమనేరులో వెలసిన తిరుపతి గంగమ్మగుడి నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం శుక్రవారం స్థానిక గంగమ్మగుడిలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే అమరనాథరెడ్డి, బాలాజీ కో ఆపరేటివ్ సూపర్‌బజార్ అధ్యక్షుడు ఆర్‌వి బాలాజీ హాజరయ్యారు. గంగమ్మగుడి చైర్మన్‌గా శ్రీధరనాయుడు, డైరెక్టర్లుగా శ్యామల, చిన్ని, విజయశేఖర్, ఐశ్వర్య, లోకేష్, రోహిణి, నాగరాణి,ఆదెప్ప, ఈశ్వర ప్రసాద్, పసుపులేటి రాజేష్, ఆనందతీర్థరావు నియమితులయ్యారు. వీరందరి చేత ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగమ్మగుడి పాలకమండలి సభ్యులు కావడం పూర్వజన్మ సుకృతమన్నారు. రెండేళ్ళ పదవీ కాలంలో గంగమ్మ జాతరను పారదర్శకంగా జరపుకోవాలని అమ్మవారి ఆశీస్సులు పట్టణ ప్రజలకు ఎల్లవేళలా వుండాలని ఆకాంక్షించారు.

పొంచివున్న ప్రమాదం

టెలిఫోన్ స్థంభానికి విద్యుత్ వైర్లు

పలమనేరు టౌన్, అక్టోబర్ 24 ప్రభాతవార్త:

పలమనేరు పోలీస్ స్టేషన్ వద్ద ప్రజలు రద్దీగా తిరిగే స్థలంలో ప్రమాదం పొంచివుంది. బిఎస్ఎన్ఎల్ టెలిఫోన్ స్థంభానికి విద్యుత్ తీగలు అమర్చి విద్యుత్‌శా

తిరుపతి డివిజన్

పోలీసుల ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

రేణిగుంట అక్టోబర్ 24 ప్రభాతవార్త:

తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు రేణిగుంట డిఎస్పి శ్రీనివాసరావు సూచనలతో అర్బన్ సీఐ జయచంద్ర పర్యవేక్షణ లో రేణిగుంట బాలికల ఉన్నత పాఠశాల నందు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం సైబర్ నేరాలు ట్రాఫిక్ నియమాలపై విద్యార్థినులకు ట్రైనీ ఎస్సై స్వాతి, ఉమెన్ ఏఎస్ఐ పార్వతి సమక్షంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటోల్లో గెలుపొందిన విద్యార్థినులకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటిని స్వర్గధామం చేసుకోవాలి : రేహాన్

శ్రీకాళహస్తి,అక్టోబర్ 24 ప్రభాతవార్త :

నేడు సమాజంలో వ్యక్తుల మనస్తత్వం బయట అందరితో ఎంతో సంతోషంగా గడిపే మనం ఇంటికి రాగానే మూతిముడుపులు, విరుపులతో గడుపుతున్నామని ఈ విధానం మారాలని హాఫీజే ఖుర్ఆన్ రేహాన్ సాహెబ్ అన్నారు.శుక్రవారం జామియా మస్జిద్‌లో ప్రత్యేక ప్రార్థనల సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం ఇంటిని స్వర్గధామం చేసుకోవాలన్నారు. బయట మనం ఎందరితో సఖ్యతగా ఉన్నా ఇంటి వచ్చే సరికి రుస రుస లాడుతుంటామన్నారు. ఇది మన ప్రవక్త ప్రవర్తనకు వ్యతిరేకం అన్నారు. ఆయన ఆచరించిన మార్గాలను ఆచరించక పోవటం దురదృష్ట కరమన్నారు. భర్తతో ఎంతో సఖ్యతగా ఉంటూ ఇంటి పనుల్లో సహాకరించే వారన్నారు. అంతేకాక కుటుంబసభ్యులతో కలగొలుపుగా ఉంటూ కోపం అనేది కనబడకుండా వ్యవహారించే వారన్నారు. నేడు సమాజంలో ఈ వాతావరణం కొరవడిందన్నారు. మనం బయట మేధావులతో ఎంతో బాగా ఉన్నా ఇంటిలో సంతోషం లేనిదే సంతోషం రాదన్నారు.

తెలుగుగంగలో గల్లంతైన ఆవు

తొట్టంబేడు,అక్టోబర్ 24 ప్రభాతవార్త: తొట్టంబేడు మండలం చిన్న కనపర్తికి చెందిన రైతు పాండుకుస ంబంధించిన అవు తెలుగుగంగలో ప్రవహిస్తున్న వర్షపు నీటిలో కొట్టుకుపోయిందని రైతు పశుసంవర్ధక శాఖ అధికారులకు శుక్రవారం ఫిర్యాదు చేసారు. మేతకు పంపిన ఆవు తిరిగి రాలేదని పరిశీలించగా తెలుగుగంగ కాలువలో కొట్టుకుపోయిందని వివరించారు. ఈ జెర్సి అవు విలువ రూ.70వేలు అని వివరించారు. రైతు ఫిర్యాదు మేరకు నష్టపరిహారానికి నివేదికలను కలెక్టర్‌కు పంపినట్లు పశుసంవర్ధకశాఖ అధికారి శరత్‌చంద్ర వివరణ ఇచ్చారు.

కళాశాలల ప్రైవేటీకరణ వద్దు అంటూ సంతకాలు

శ్రీకాళహస్తి,అక్టోబర్ 24 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం చేపట్టిన మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు నిరసనగా వైకాపా పార్టీ పిలుపు మేరకు శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి మాజీ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాలను చేపట్టారు. పట్టణంలోని 1వ వార్డులో ఈ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమాల్లో అంజూరు తారక శ్రీనివాసులుతో పాటు పసల రమణయ్య, పసల సురేష్, రామచంద్రయ్య, కమలాకర్,ప్రసాద్,ఈశ్వరయ్య, కృష్ణయ్య, పఠాన్ ఫరీద్‌ఖాన్, సిరాజ్‌బాషా,పులి రామచంద్రయ్య శ్రీకాళహస్తికి చెందిన నాయకులు పాల్గొన్నారు.

మాజీ ఎంఎల్‌ఏను సత్కరిస్తున్న నాయకులు

శ్రీకాళహస్తి,అక్టోబర్ 24 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డిని శుక్రవారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో బిసి నాయకులు సత్కరించారు. ఆయన ఆదేశాలతో వార్డుల్లో పార్టీ పిలుపు మేరకు మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు నిరసనగా సేకరిస్తున్న కోటి సంతకాల కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని వివరించారు.ఈ మేరకు ఆర్కాట్ శంకర్, సుబ్బారెడ్డి, నాగేంద్రరెడ్డి,మునిరామయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తీశ్వరాలయం ఆకాశదీపం



శ్రీకాళహస్తి,అక్టోబర్ 24 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక మాసం సందర్భంగా ప్రతి రోజూ కోట మండపం వద్ద ఆకాశ దీపంను వెలిగించటం ఆనవాయితి.ఈ నేపథ్యంలో శుక్రవారం ఆకాశ దీపాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇఓ డి.బాపిరెడ్డి మాట్లాడుతూ కార్తీక మాసం సోమవారాల్లో కార్యక్రమాలను వివరించారు. ఈనెల 27న మొదటి సోమవారం నారదపుష్కరినిలో, నవంబర్ 3 రెండవ సోమవారం వైష్ణవ కోనేరులో, నవంబర్ 10న భరద్వాజ తీర్థంలో దీపోత్సవాలు నిర్వహించుటకు నిర్ణయించినట్లు ఇఓ తెలిపారు.కాగా స్వర్ణమ్మ హారతులను నవంబర్ 19 అమావాస్య సందర్భంగా సాయంత్రం 7గంటలకు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఈ మహాదీపారాధనకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.

నకిలీ పట్టాలపై చర్యలు తీసుకోండి: ఎంఎల్‌ఏ

తొట్టంబేడు,అక్టోబర్ 24 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి పొలిమేరల్లోని రాజీవ్‌నగర్‌లో నకిలి పట్టాల భాగోతంపై అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి శివమెత్తారు.ఈ సందర్భంగా ఆయన శుక్రవారం పంచాయతీరాజ్ అతిథి గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నవంబర్ 1నుంచి 10వరకు రాజీవ్‌నగర్ డ్రైవ్ పేరిట అధికారులతో విచారణ జరపనున్నట్లు వివరించారు. గతంలో ఇచ్చిన పట్టాల రికార్డు, ప్రస్తుతం ఉన్న వారి వివరాలతో రాజీవ్‌నగర్‌లో ఉంటారని వివరించారు. రాజీవ్‌నగర్‌లో ప్రతి రోజూ ఒక గంట పాటు అక్కడ ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసుకొని విచారిస్తామన్నారు.గతంలో పట్టాలు పొందిన పట్టాలతో పాటు ఆధార్‌కార్డులను తెచ్చి ధృవీకరించుకోవాలని ఎంఎల్‌ఏ సూచించారు.ఈ కార్యక్రమాల్లో ఆర్‌డిఓ భాను ప్రకాష్‌రెడ్డి, ఎంఆర్‌ఓలు విఆర్‌లు పాల్గొంటారన్నారు.

తాగునీటి బోరులో కలుషిత నీరు

విజయపురం, అక్టోబరు 24 ప్రభాతవార్త: మండలంలోని గొల్లకండ్రిగ పంచాయ తీకి తాగునీరు అందించే బోరులో కలుషిత నీరు కలిసిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇటీవల తిరుత్తణి-నాగలాపురం రోడ్డు విస్తారణలో భాగంగా గొల్లకండ్రిగ వద్ద ఉన్న కల్వర్టు పైపు తొలగించి రోడ్డు వేశారు. దీంతో వర్షం నీరు బయటకు వెళ్లే మార్గం లేకపోవడంతో గొల్లకండ్రిగ శ్మశానం, తాగునీటి బోరు వద్ద దీర్ఘకాలంగా నిలిచి ఉంది. ఇలా నిలిచి ఉన్న వర్షపునీరాంత బోరులోకి వెళ్లి కలుషితమ వుతున్నాయని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఒక్కో సారి నీటిలో కుళ్లిపోయిన కప్పలు, ఎలుకలు వెళ్ళడంతో వాసన వస్తున్నాయని అధికారులు చెప్పినా పట్టించుకోలేదని, ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

పోలీసు కార్యాలయ సిబ్బంది సమర్థవంతంగా విధుల నిర్వహణ

– జిల్లా పోలీసు కార్యాలయంను అకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ తుషార్‌డూడి

చిత్తూరు, అక్టోబర్ 24 ప్రభాతవార్త:

జిల్లా పోలీసు కార్యాలయంలో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది సక్రమంగా, సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని ఎస్పీ తుషార్ డూడి ఆదేశించారు. ఎస్పీ తుషార్ డూడి శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంను అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ తుషార్ డూడి మాట్లాడుతూ కార్యాలయంలోని పరిపాలన విభాగంలోని ఎ, బి, పి సెక్షన్లు, డిపిఓ స్టోర్, మెసేజ్ సిస్టం రూమ్, సర్వీస్ బుక్ రూమ్, రికార్డు రూమ్, కోర్టు మానిటరింగ్ వింగ్, సైబర్ సెల్, ఐటి కోర్ టీమ్, ఎస్‌బిఎక్స్ ఆఫీసులను ఎస్పీ పరిశీలించారు. ఒకొక్క విభాగం పనితీరును సంబంధిత అధికారులను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆయా విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది, మినిస్టీరియల్ స్టాఫ్ యొక్క విధులను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది తమ విధులను సక్రమంగా, సమర్థవంతంగా నిర్వర్తించడానికి సలహాలు, సూచనలు చేశారు. ఆయా సెక్షన్ల పనితీరును సంబంధిత సూపరిటెండెంట్‌లు తరచూ తనిఖీ చేయాలని, ఫైల్స్ పెండింగ్ లేకుండా సకాలంలో పూర్తి చేయాలని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తుషార్ డూడితో పాటు ఎఎస్పీ అడ్మిన్ ఎస్ఆర్ రాజశేకర్‌రాజు, కార్యాలయ ఎఓ నాగభూషణమ్మ, ఇతర అధికారులు వున్నారు.

జిల్లా స్థాయి యువజనోత్సవాలలో సాంస్కృతిక పోటీలకు దరఖాస్తు చేసుకోండి

తిరుపతి క్రీడ, అక్టోబర్ 24 ప్రభాతవార్త:

శ్రీ వివేకానంద స్వామి జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం నిర్వహించే జాతీయ యువజనోత్సవాలు, రాష్ట్ర స్థాయిలో యువజనోత్సవాలలో పాల్గొనేందుకు సెట్విన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో యువ కళాకారులకు ఈ నెల 28వ తేది ఎమ్రాల్డ్స్ డిగ్రీ, పిజి కళాశాల, నరసింహ తీర్థకట్టు వీధి తిరుపతిలో సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తున్నట్లు సెట్విన్ నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలలో మొదటి స్థాయిలో గెలుపొందిన వారికి రాష్ట్ర స్థాయి పోటీల నందు పాల్గొనే అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన వారు జనవరిలో న్యూ డిల్లీలో జరిగే జాతీయ స్థాయి యువజనోత్సవాలలో పాల్గొనేందుకు అర్హులన్నారు. ఈ నెల 27వ తేదిలోగా తమ పేరు, పుట్టిన తేది, పోటీలో పాల్గొనే అంశంను 8341111687 వాట్సాఫ్ నెంబర్‌కు కానీ, సెట్విన్ కార్యాలయం తిరుపతి నందు అందజేసారు. మరిన్ని వివరాలకు 0877- 2286921, 8341111687 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

శ్రీసిటీలో 'నిట్టన్ ఇండియా' అదనపు ఉత్పత్తి కేంద్రం ప్రారంభం

సత్యవేడు, అక్టోబరు 24 ప్రభాతవార్త:

శ్రీసిటీలోని జపాన్‌కు చెందిన నిట్టన్ వాల్వ్ కంపెనీ లిమిటెడ్ అనుబంధ సంస్థ నిట్టన్ ఇండియా టెక్ నిట్ పరిశ్రమ అదనపు ఉత్పత్తి కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. హ్యుందాయ్, హోండా, టయోటా, అశోక్ లేలాండ్, రాయల్ ఎన్‌ఫీల్డ్, యమహా, హెచ్ ఎంఎస్‌సీ వంటి ప్రముఖ ఆటో మొబైల్ సంస్థలకు వాల్వ్‌లు సరఫరా చేస్తున్న నిట్టన్ ఇండియా, ఈ విస్తరణలో వార్షిక ఉత్పత్తి సామర్థ్యాన్ని 12 మిలియన్ నుంచి 24 మిలియన్ ఇంజిన్ వాల్వ్‌లకు పెంచింది. కాగా నూతన ప్లాంట్ సుమారు 7 ఎకరాల్లో 7,350 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేశారు. సంస్థ మొత్తం పెట్టుబడి రూ.257 కోట్లకు పెరిగింది. ఉద్యోగుల సంఖ్య 270 నుంచి 370కి పెరిగి, స్థానిక ఉపాధి అవకాశాలను పెంపొందించింది.

మంత్రి నాదెండ్లను కలసిన జనసేన నాయకులు

సత్యవేడు, అక్టోబరు 24 ప్రభాతవార్త:

రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ను సత్యవేడు జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కూరాకుల రూపేష్ కలసి మండలంలో పార్టీ పరిస్థితిపై చర్చించారు. సత్యవేడు జనసేన పార్టీ మండల అధ్యక్షుడు రూపేష్, శ్రీ పల్లికొండేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యుడు హేమంత్‌తో కలసి తిరుపతిలో మంత్రి నాదెండ్ల మనోహర్‌ని శుక్రవారం కలిశారు. పద్మావతి గెస్ట్‌హౌస్‌లో మంత్రిని కలసిన రూపేష్ మొదటిగా శ్రీ పల్లికొండేశ్వర స్వామి ఆలయ కమిటీలో జనసేన పార్టీ తరపున హేమంత్‌కుమార్‌కు స్థానం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మండలంలో పార్టీ స్థితిగతులపై ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సత్యవేడు పట్టణ అధ్యక్షుడు మణి తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరుని దర్శించిన ప్రజ్ఞానంద సరస్వతి

వడమాలపేట, అక్టోబరు 24 ప్రభాతవార్త:

వడమాలపేటలోని అప్పలాయ గుంటలో అభయహస్తంతో వెలసిన ప్రసన్న వెంకట శ్వర స్వామిని పశ్చిమ గోదావరి జిల్లా పెను గొండ క్షేత్రం శ్రీ ప్రజ్ఞానంద సరస్వతి(బాల స్వామి) శుక్రవారం దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానికి విచ్చేసిన ప్రజ్ఞానంద సరస్వతికి ఆలయ అధికారి వేణుగోపాల్, ప్రధాన అర్చకులు సూర్యకుమారాచార్యులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు.

నాగుల చవితికి ముస్తాబైన దేవాలయం

పుత్తూరు రూరల్, అక్టోబరు 24 ప్రభాతవార్త:

పుత్తూరు పట్టణంలోని రైల్వే కోటర్స్ సమీపంలో ఉన్న శ్రీ నాగాలమ్మ దేవాలయం శనివారం నాగుల చవితి సందర్భంగా ఆలయాన్ని ముస్తాబు చేశారు. ఇందు కోసం ఆలయాన్ని విద్యుత్ దీపాలంకరణ, చలువ పందిళ్లు మామిడాకు తోరణాలతో సుందరంగా అలంకరిం చారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వివరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేకమైన ఏర్పాట్లు చేస్తున్నారు.

స్విమ్స్‌లో ప్రపంచ పోలియో దినోత్సవం

తిరుపతి హెల్త్, అక్టోబరు 24 ప్రభాతవార్త:

వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్) కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల లెక్చరర్ గ్యాలరీ 3 నందు ప్రపంచ పోలియో దినోత్సవంను నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ తెలియజేశారు. స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్.ఆర్.వి.కుమార్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్విమ్స్ పిడియాట్రిక్స్ (చిన్న పిల్లల వైద్య విభాగం) విభాగాధిపతి డాక్టర్. యన్.పునీత్ మాట్లాడుతూ భారతదేశంలో వైకల్యానికి ప్రధాన కారణం పోలియో వుండేదని, అయితే ఇప్పుడు పోలియోపై అవగాహన వుండటం వల్ల 99 శాతం వరకు తగ్గిపోయిందన్నారు. ప్రతి ఒక్కరూ షెడ్యూల్డ్ ప్రకారం వేయించుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ మెడిసిన్ విభాగం వైద్యులు డాక్టర్. భవాని, డాక్టర్. ఐశ్వర్య, డాక్టర్. అంజన్ కుమార్, డాక్టర్.అజిత డాక్టర్. ప్రియదర్శిని, డాక్టర్. బాలాజీ, వైద్య విద్యార్థులు, స్విమ్స్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణముఖీనదికి వరద ఉధృతి

చంద్రగిరి, అక్టోబర్ 24 ప్రభాతవార్త:

ఉపరితల ఆవర్తనంతో గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు శుక్రవారం నాటికి స్వర్ణముఖీనదిలో వరద ఉధృతి పెరిగింది. మండల పరిధిలోని ఐతేపల్లి-కొటాల మార్గమధ్యలోని పులిత్తివారిపల్లి వద్ద వరద ఉధృతి ప్రజలు వెళ్ళడానికి వీలులేని స్థాయిలో వున్నది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఆదేశాల మేరకు.. రెవెన్యూ, పోలీసు, ఆర్‌అండ్‌బి అధికారులు సమన్వయంతో వ్యవహరించి ముళ్ళకంచెలతో హెచ్చరికలు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శివరామసుబ్బయ్య, ఎస్ఐ అనిత, ఆర్‌అండ్‌బి డిఈ శ్రీనివాసులు, ఏఈ అజిత్‌కుమార్ రెడ్డి, విఆర్‌ఓ విజయ్, తదితరులు పాల్గొన్నారు.

26న నామ సంకీర్తన వైభవం

తిరుపతి కలెక్టరేట్,అక్టోబర్ 24 ప్రభాతవార్త :

విశ్వామిత్ర సర్వీస్ సొసైటీ, ఆర్ట్ ఆఫ్ హ్యూమానిటీ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 26వ తేది ఆదివారం నామ సంకీర్తన వైభవం భక్తి సంగీత కచేరిని ఏర్పాటు చేసినట్లు సొసైటీ వ్యవస్థాపక కార్యదర్శి డాక్టర్ కే సుబ్రహ్మణ్యం తెలిపారు. కేటీ రోడ్ ఎన్ జి ఓ కాలనీ లోని అరబిందో సొసైటీలో ఆదివారం ఉదయం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో రామస్వామి రఘుపతి, ఎన్.నిర్మల,కే. హేమలత, కె ఆర్ హరిచందన పలు సంకీర్తనలను ఆలపిస్తారని వివరించారు.ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా పరిహార సేవ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ బి.చక్రపాణి,ఘంటసాల గానకళా పీఠం అధ్యక్షులు మల్లం విజయకుమార్ రెడ్డి, ప్రముఖ రంగస్థల నటుడు బొందు రామచంద్రారెడ్డి పాల్గొంటారని చెప్పారు. సంగీతాభిమానులు, కళా ప్రియులు కార్యక్రమం లో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఎమ్మెల్యే ఆదేశాలతో రైతులకు యూరియా పంపిణీ

రేణిగుంట అక్టోబర్ 24 ప్రభాతవార్త:

రేణిగుంట మండలంలోని రైతులకు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలతో సింగిల్ విండో చైర్మన్ వీరాపురం భాస్కర్ రెడ్డి శుక్రవారం యూరియా పంపిణీ చేశారు. రైతులు యూరియా కొరతతో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో యూరియా పంపిణీ రైతులకు ఆనందాన్ని కలిగించింది. కార్యక్రమంలో వన్యకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ చిన్నారెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు జి పాలెం రాజశేఖర్ రెడ్డి, టిడిపి నేతలు, రైతులు పాల్గొన్నారు.

మైనర్ బాలికను వేధించినందుకు యువకుడు అరెస్ట్

– ఫోక్స్ కేసు నమోదు...కోర్టుకు హాజరు

తిరుపతిరూరల్, అక్టోబర్ 24 ప్రభాతవార్త:

తిరుపతిరూరల్ పోలీసు స్టేషన్ పరిధిలోని వెంకటాద్రి అపార్టుమెంట్‌లో కోలా దిలీప్‌కుమార్ (28), ఓ మైనర్ బాలికను వేధిస్తూ...తనను ప్రేమించమని...లేకపోతే చంపేస్తానని బేధిరించి, వేధింపులు గురి చేస్తున్నాడని బాలిక తల్లి ఫిర్యాదు మేరకు విచారించి, నిజనిర్ధారణ చేసి అతనని అరెస్ట్ చేసి, ఫోక్స్ చట్టం కింద కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు తిరుపతి అడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారి తెలిపారు. శుక్రవారం తిరుపతిరూరల్ పోలీసు స్టేషన్ నందు డియస్పీ ప్రసాద్, సిఐ చిన్నగోవిందులతో కలిసి కేసు వివరాలను ఏఎస్పీ వెల్లడించారు. దిలీప్‌కుమార్ అనే వ్యక్తికి ఇదివరకే పెళ్లైందని, ఈ నెల 22న రాత్రి సదరు బాలికను బెదిరించడంతో ఆమె కేకలు వేయడంతో పరార్ అయ్యాడని, బాలిక తల్లి ఫిర్యాదు చేయడంతో 23వ తేది అరెస్ట్ చేసి, శుక్రవారం కోర్టుకు హాజరుపరు స్తున్నట్లు ఏఎస్పీ తెలిపారు. తిరుపతి జిల్లాలో బాలికల పట్ల గానీ, మహిళల పట్లగాని, ఎవరైనా అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని ఇదివరకే ఏస్పీ సుబ్బరాయుడు ఆదేశించినట్లు తెలిపారు.

ప్రజలందరు పారిశుద్ధ చర్యలకు సహకరించి డ్రై డేను పాటించండి

నారాయణవనం, అక్టోబర్ 24 ప్రభాతవార్త :

శుక్రవారం నారాయణవనం మండలంలోని 19 పంచాయతీల్లో వైద్యాధికారులు డ్రై డేను పాటించారు. ఈ సందర్భంగా అన్ని గ్రామాల్లోను మురికి కాలువలను శుభ్రం చేయడంతో నీటి నిల్వ వుండ కుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచనలు ఇచ్చారు. ప్రతి ఇళ్ల వద్దకు వెళ్లి ఫీవర్ సర్వే కూడా చేశారు. టైర్లు, కోడిగుడ్డు బొప్పిలు, చిప్పలు, కుండలు, రోల్లో ఎక్కడ నీరు నిల్వ వుండకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

తిరుచ్చివాహనంపై పద్మావతీ అమ్మవారు సాక్షాత్కారం

నారాయణవనం అక్టోబర్ 24 ప్రభాతవార్త :

నారాయణవనంలోని కల్యాణవెంకటేశ్వరుని ఆలయం లో శుక్రవారంతో భక్తుల సందడి అధికమైంది. అంతకు ముందు అమ్మవారిని,స్వామివారిని సుప్రభాత సేవలతో మేల్కొలిపి, సుగంధద్రవ్యాలతో అభిషేకించారు. అనంతరం అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో సుమనోహరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. సాయంత్రం తిరుచ్చివాహనంపై అదిరోహించి ఊరేగించారు. అనంతరం 5 గంటల నుంచి గంట పాటు ఊంజలొసేవ నిర్వహించారు. టిటిడి అధికారులు భక్తులకు అమ్మవారి ప్రసాదాలను అందించారు.

జన జీవనం..అస్తవ్యస్థం

నారాయణవనం, అక్టోబర్ 24 ప్రభాతవార్త :

బంగాళాతంలో ఏర్పడిన తుఫాన్‌తో కురుస్తున్న భారీ వర్షంతో జన జీవనం పరిస్థితి అస్థవ్యస్థంగా మారింది. కురుస్తు న్న భారీ వర్షంతో చెరువులకు నీరు చేరుతున్నది. అలాగే పంట పొలాల్లోను వర్షపునీరు నిలుస్తున్నది. దీంతో రైతుల కళ్లలో ఆనందం కనిపిస్తున్నది. కురుస్తున్న వర్షంతో తిరువట్యం, సముదాయం, తుంబూరు. పాలమంగళం బ్రిడ్జిలపై నీటి ప్రవాహంతో రాకపోకలకు అంతరాయం కలుగుతున్నది. కైలాసకోనలో జలపాతం దుమకంతో ఓ పక్క పర్యాటకలు సందడి చేస్తున్న, మరో పక్క ప్రమాదం పొంచి వుందని జలపాతం వద్దకు వెళ్ల వద్దని అధికారులు సూచనలు చేస్తున్నారు. తుంబూరు, పాలమంగళం, తిరువట్యం గ్రామాల నుంచి నారాయణవనం పుత్తూరుకు రాకపోకలు ఆగిపోయింది. విద్యార్థులు పాఠశాలలకు వెళ్లడానికి ఇబ్బందిపడుతున్నారు. పాలమంగళం దక్షణపుకండ్రిగ బ్రిడ్జి పనులు అసంపూర్తిగా ఆగిపోయి వుండడం వల్ల ఈ బ్రిడ్జిని దాటడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

కురుస్తున్న వర్షంతో కోన జలపాతానికి జల కళ

నారాయణవనం, అక్టోబర్ 24 ప్రభాతవార్త :



తుఫాన్‌తో కురుస్తున్న వర్షంతో కైలాసకోన జలపాతం సుమారు సుమారు 20 అడుగుల ముందుకు వచ్చి దుముకుతున్నది. గత నాలుగురోజుల నుంచి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షంతో జలపాతం ఉధృతంగా ప్రవహించడంతో పర్యాటకులు జలపాతంలో స్నాన ం చేయడానికి పోటీ పడుతున్నారు. నడింకోన, శింగరికోనలోను జలపాతం ఉధృతంగా ప్రవహిస్తున్నది. కైలాసకోన, శింగిరికోన జలపాతంలో పర్యాటకుల సంఖ్య కార్తీక మాసంతో మరింత పెరిగింది.

ఎన్‌సిసి కేడెట్లు ఎంపిక

పాకాల, అక్టోబర్ 24 ప్రభాతవార్త:

పాకాల స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం రోజున ఎన్‌సిసి కేడెట్లను ఎంపిక చేయడం జరిగింది. 29వ ఆంధ్రా బెటాలియన్, తిరుపతి అధికారులు భిమల్ సింగ్, ప్రకాష్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ పరీక్షలు నిర్వహించి 20 మంది విద్యార్థులను ఎంపిక చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు డా. ఎస్వి రమేష్ కుమార్, ఎన్‌సిసి ఆఫీసర్ డా.ఈశ్వరబాబు, రమణమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

భూములను దోచుకున్న వారిపై చర్యలు తీసుకోండి

కేవీబీ పురం, అక్టోబరు 24 ప్రభాతవార్త:

ఎస్సీ, ఎస్టీ, బీసీలకు చెందిన భూములను దోచుకున్న వారిపై చర్యలు తీసుకుని నిజమైన లబ్ధిదారులకు భూములను పంచాలని బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు పరశురాముడు ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజమైన నిరుపేద కుటుంబాలకు చెందాల్సిన సర్వే నెం.315,316,317,318,319,320,321,254పీ, 22,416 ఖాతాలో ఉన్న డీకేటీ భూములను ఎంఏ రాజుల కండ్రిగ గ్రామానికి చెందిన కొంత మంది అగ్రవర్ణ కులాల వారు రైతుల పేరిట నకిలీ పాసు పుస్తకాలను సృష్టించి వందల ఎకరాల డీకేటీ భూములను అక్రమించారని ఆరోపించారు.నిజమైన లబ్ధిదారులను ఎస్సీ, ఎస్టీ, బీసీలకు న్యాయం జరగకపోతే ఆమరణ నిరాహారదీక్షకు దిగుతానని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో రైతులు పురుషోత్తం, బాబు, భాస్కర్, శివ, నెట్టేరు చెంగయ్య, పాతపాళెం వెంకటముని, సుబ్బమ్మ, చరణ్, శంకర్, మధు, కన్నయ్య, అప

రక్తదానం ప్రాణదానంతో సమానం: సిఐ

వెంకటగిరి, అక్టోబర్ 24 ప్రభాతవార్త: రక్తదానం చేయడం వల్ల ప్రమాదంలో ఉన్న వారి ప్రాణాలు కాపాడిన వారు అవుతారని సీఐ ఏవి రమణ తెలిపారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా వెంకటగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రక్తదానం చేయడం వల్ల ఎవరు అనారోగ్యానికి గురువు కాదని తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఓసారి రక్తం ఇవ్వడం వల్ల ఆరోగ్యంగా కూడా ఉంటారని తెలిపారు. చేనేత శిక్షణ సంస్థ విద్యార్థులు, తెలుగు యువత నాయకులు, పలువురు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో బాలాయపల్లి, డక్కిలి ఎస్సైలు కామినేని గోపి, శివశంకర్ రావు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బీరం రాజేశ్వరరావు, శ్రీకాళహస్తి ఆలయం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు కౌసల్య అమ్మ, టిడిపి పాటలు పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ, బిజెపి పట్టణ అధ్యక్షులు కృష్ణమూర్తి, మధు నాయుడు మధు నాయుడు ఆనంద్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

టెలికం సలహా మండలి సభ్యులుగా హరికృష్ణ

వెంకటగిరి, అక్టోబర్ 24 ప్రభాతవార్త: జిల్లా టెలికం సలహా మండలి సభ్యులుగా చిట్టేటి హరికృష్ణను నియమిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఎంపీ గురుమూర్తి ప్రతిపాదనల మేరకు ఆయనకు ఈ పదవి ఇచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ హరికృష్ణ పదవి ఇవ్వాలని వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి సూచన మేరకు ఎంపీ పదవి ఇప్పించారు. ఇటీవల హరికృష్ణకు రాష్ట్ర మున్సిపల్ వింగ్ కార్యదర్శి పదవిని కూడా ఇచ్చారు.

బస్సు దుర్ఘటనలో మృతులకు సంతాపం : ఎమ్మెల్యే

వెంకటగిరి, అక్టోబర్ 24 ప్రభాతవార్త: కర్నూలు జిల్లా సీమ ప్రాంతాన్ని కుదిపేసిన బస్సు ప్రమాదంపై ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సు ప్రమాదంలో 22 మంది ప్రాణాలు కోల్పోవడం హృదయ విదారకం. నెల్లూరు జిల్లా వింజమూరుకు చెందిన రమేష్ కుటుంబం సజీవదహనం కావడం దురదృష్టకరం. రమేష్‌తో పాటు ఆయన భార్య, ఇద్దరు చిన్నారులు నిద్రలోనే మృతి చెందడం మనసును కలచివేస్తుంది అన్నారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని రామకృష్ణ ప్రార్థించారు.

కోదండరామస్వామి ఆలయ చైర్మన్‌గా కోట

చిల్లకూరు, అక్టోబర్ 24 ప్రభాతవార్త: మండల పరిధిలోని తమ్మిన పట్నం గ్రామంలో ఏర్పాటై ఉన్న శ్రీ కోదండరామస్వామి దేవస్థానం చైర్మన్‌గా కోట సతీష్ నిమతులయ్యారు. అదే విధంగా కమిటీ సభ్యులుగా భర్తని రామయ్య కె.సుబ్రహ్మణ్యం పి. మహా లక్ష్మమ్మ, ఎం.లక్ష్మమ్మ, కె.కోటేశ్వరమ్మ, పి రవి, ఎన్ రాజేశ్వరమ్మ, కె.బాలయ్య, ఆర్.రత్తమ్మ, డి.నిరంజన్ రావు నియమించారు. కోట సతీష్ మాట్లాడుతూ పార్టీలో పనిచేసినందుకు గుర్తుగా గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాసింజర్ కుమార్ ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి గంగాప్రసాద్, తానంకి నానాజీ మండల పార్టీ అధ్యక్షులు నువ్వు రాజశేఖర్‌రెడ్డి ఆశీస్సులతో ఈరోజు మాకు ఈ పదవులు రావడం సంతోషదాయకమన్నారు.

పాఠశాలకు సామాగ్రి వితరణ

చిల్లకూరు, అక్టోబర్ 24 ప్రభాతవార్త: లయన్స్ రీజియన్ చైర్మన్ ఆదర్శ కృష్ణమూర్తి క్లబ్ విజిట్ సందర్భంగా క్యాలెండర్ ఈవెంట్ లో భాగంగా చిల్లకూరు మండలం ఎన్.ఆర్ పల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ఐక్యరాజ్యసమితి ఆవిర్భావ దినోత్సవాన్ని పిల్లల మధ్యలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ గూడూరు లయన్స్ క్లబ్ విద్య పట్ల చూపుతున్న శ్రద్ధను లయన్స్ డిస్ట్రిక్ట్ చైర్మన్ అభినందించారు. ప్రధానోపాధ్యాయిని విజయలక్ష్మి కోరిక మేరకు కంప్యూటర్‌కు కావలసిన సిపియు, యుపిఎస్ దాదాపు 20 వేల రూపాయలు అందించుటకు ముందుకు వచ్చారు. విద్యార్థులకు ఇతర వస్తువులకు గాను ఐదువేల రూపాయలు రీజియన్ చైర్మన్ కృష్ణ మూర్తి అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అక్కన రమణయ్య, లయన్ మురళి రెడ్డి, రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ గిరినాథ్, సీనయ్య, ట్రెజరర్ వీరేంద్రనాథ్, సెక్రటరీ రావురి రవిచంద్ర హై స్కూల్ హెడ్మాస్టర్ విజయలక్ష్మి, విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో

వాకాడు, అక్టోబర్ 24 ప్రభాతవార్త: మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఎం. సాయి ప్రసాద్ వాకాడు 1 సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సచివాలయంలో ఉన్న పలు రికార్డులు పరిశీలించారు. సచివాలయ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో మురుగునీరు నిలవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు ఫాగింగ్ యంత్రాలతో ఫాగింగ్ చేయాలని బ్లీచింగ్ పౌడర్‌ను నిల్వ నీటిపై చల్లాలని, గ్రామంలో ఎటువంటి అస్వస్థత గురయ్యే పరిస్థితులు ఏర్పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవళిక, వాకాడు సర్పంచ్ బండి వెంకటరత్నమ్మ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్ డీలర్లను సన్మానించిన తహశీల్దార్

వాకాడు, అక్టోబర్ 24 ప్రభాతవార్త: మండల కేంద్రంలో పనిచేస్తున్న ఇద్దరు రేషన్ డీలర్లను తహశీల్దార్ సయ్యద్ ఇక్బాల్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. శుక్రవారం కార్యాలయంలోని మండలంలోని పనిచేస్తున్న రేషన్ డీలర్లతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధన మేరకు ఒకటో తేదీ నుండి 15వ తేదీ లోపు ఇచ్చిన రేషన్ బియ్యం ప్రజలకు సకాలంలో అందుబాటులో ఉండి వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిటి హంజు తులాఖాన్ , ఆర్ఐ అఖిల్, సిబ్బంది, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించండి

వాకాడు, అక్టోబర్ 24 ప్రభాతవార్త: వాకాడు డిపో ఆవరణంలో ఎన్ఎంయుఏ ఆధ్వర్యంలో న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని నిరసనలు తెలియజేశారు. శుక్రవారం ఎంఎం యుఏ మూడవ విడుదల ప్లేకార్డులు పెట్టి డిమాండ్ డిస్ ప్లే కార్డుల ద్వారా తమ యొక్క డిమాండ్లపై పరిష్కరించాలన్ని, డిపో మేనేజర్ మొండి వైఖరిపై నిరసనగా తెలియపరచడమైనది. ఈ సందర్భంగా ఎన్ఎంయుఏ అధ్యక్షులు, కార్యదర్శులు మాట్లాడుతూ మాట్లాడుతూ హెడ్ ఆఫీస్ వారు ఇచ్చిన సర్క్యూలర్లను అమలు పరచాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సంపత్ కుమార్, ప్రశాంత్, ఎన్ ఎం యు ఏ నాయకులు తదితరులు ఉన్నారు.

రక్తదానం చేసి...ప్రాణదాతలు కండి

కోట, అక్టోబర్ 24 ప్రభాతవార్త: రక్తదానం చేయడం వలన ప్రాణదాతలవుతారని ఎంవి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలామోహన్‌కృష్ణ అన్నారు. శుక్రవారం కోట మండలం చెందోడు గ్రామంలో దివంగత ముప్పవరపు వెంకటేశ్వర రావు, ఆదిలక్ష్మిల జ్ఞాపకార్థం ఎంవి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని తెలుగుదేశం పార్టీ నాయకుడు వాకా విజయభాస్కర్‌రెడ్డి ప్రారంభించారు. నెల్లూరు నోవా బ్లడ్‌బ్యాంక్ ప్రతినిధి బీనా మోల్డ్ కురియన్ నేతృత్వంలో రక్తదాతలను పరీక్షించి రక్తాన్ని సేకరించారు. ఈ సందర్భంగా లీలామోహన్‌కృష్ణ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి రక్తం ఎంతో అవసరమని, తమ ఫౌండేషన్ ప్రారంభించి 18 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎం.విజయలక్ష్మి, ఎం.ధరణి, వెంకటేశ్వర్లు, బూత్ కన్వీనర్ ధనయ్య, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ చల్లా పుట్టయ్య, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ నవీకరణ చేసుకోండి : ఎంపిడిఓ

కోట, అక్టోబర్ 24 ప్రభాతవార్త: మండలంలోని అన్ని పాఠశాలల్లో 2075 మంది విద్యార్థులు బయోమెట్రిక్ అప్‌డేట్ చేయించుకోలేదని ఎంపిడిఓ దిలీప్‌కుమార్ తెలిపారు. శుక్రవారం కోట మండలం విద్యానగర్‌లోని బాలభారతి స్కూలులో ఆధార్ కార్డులు నవీకరణ కార్యక్రమం జరిగింది. అదేవిధంగా కొత్తపట్నం, కోటలోని చైతన్య విద్యాలయంలో కూడా విద్యార్థులకు బయోమెట్రిక్ అప్‌డేట్ చేస్తామన్నారు. ఆయా కేంద్రాలను ఎంపిడిఓ దిలీప్‌కుమార్ పర్యవేక్షించారు.

మృతదేహం లభ్యం

కోట, అక్టోబర్ 24 ప్రభాతవార్త: మండలం కర్లపూడి గ్రామానికి చెందిన మానికల పోలయ్య చేపల వేటకు వెళ్లి చల్ల కాలువలో గల్లంతైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో గురువారం అగ్నిమాపక శాఖ సిబ్బంది, రెవెన్యూ, పోలీసులు బోట్లు సహాయంతో చల్ల కాలువలో గాలించినా మృతదేహం లభించలేదు. శుక్రవారం మరోసారి అగ్నిమాపక అధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో గాలించగా, చల్ల కాలువ సమీపంలో మృతదేహం లభించింది.

వైయస్సార్ సీపీ ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ

వెంకటగిరి, అక్టోబర్ 24 ప్రభాతవార్త: వై.యస్.ఆర్ సీపీ అధినేత వై.యస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి సూచనలతో స్థానిక నేదురుమల్లి నివాసం నందు వెంకటగిరి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు ఈ నెల 28వ తేదీన ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నియోజకవర్గ కేంద్రంలో జరిగే ర్యాలీ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు మాట్లాడుతూ ఈ నెల 28వ తేదీన ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వెంకటగిరిలోని నేదురుమల్లి బంగ్లా దగ్గర నుంచి ఎం.ఆర్.ఓ కార్యాలయం వరకు వెంకటగిరి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో కలిసి నిరసన ర్యాలీగావెళ్లి అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాలయ్య, మున్సిపల్ విభాగం కమిటీ రాష్ట్ర కార్యదర్శి హరికృష్ణ, కౌన్సిలర్లు శంకరయ్య, వైయస్సార్సీపి పట్టణ ఉపాధ్యక్షులు సతీష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలికల రక్షణపై అవగాహన

గూడూరు, అక్టోబర్ 24 ప్రభాతవార్త: పట్టణంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో బాలికల రక్షణ, సైబర్ క్రైమ్ చట్టాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మొబైల్ ఫోన్‌లు ఎక్కువగా వాడటం వలన కలిగే అనర్థాలను గురించి వివరించారు. అనంతరం చట్టాలపై అవగాహన కల్పించారు.

గూడూరు డివిజన్

కార్యాలయ ప్రారంభానికి సిద్ధం చేయండి : జడ్పీ సిఈవో

గూడూరు, అక్టోబర్ 24 ప్రభాతవార్త: పట్టణంలోని డిఎల్‌డివో కార్యాలయ పనులను త్వరగా పూర్తి చేయాలని నెల్లూరు జిల్లా జడ్పీ సి ఈవో మోహన్ రావు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని డిఎల్‌డివో కార్యాలయ పనులను పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నవంబర్ ఒకటవ తేదీన రాష్ట్రవ్యాప్తంగా డిఎల్‌డివో కార్యాలయాలు ప్రారంభంకానున్నాయి అని, త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈయన వెంట డిఎల్‌డివో వాణి, ఎంపిడిఓ మధుసూదన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులు వేటకు వెళ్లవద్దు : తహశీల్దార్

కోట, అక్టోబర్ 24 ప్రభాతవార్త: రాబోయే ఐదు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, సముద్రంలోకి మత్స్యకారులెవరూ వేటకు వెళ్లవద్దని తహశీల్దార్ కె.జయజయరావు చెప్పారు. ఆయన శుక్రవారం మాట్లాడుతూ బంగాళాఖాతంలోని ఆగ్నేయ ప్రాంతంలో ఏర్పడిన అల్పపీడనం రానున్న 24 గంటల్లో మరింత బలపడే అవకాశం ఉందని తెలిపారు. ఈ క్రమంలో వర్షాలు పడే సమయంలో చెరువుల వద్ద ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తహశీల్దార్ సూచించారు.

అదనపు ఉత్పత్తి కేంద్రం ప్రారంభం

శ్రీసిటీ,అక్టోబర్ 24 ప్రభాతవార్త: శ్రీసిటీలోని జపాన్‌కు చెందిన నిట్టన్ వాల్వ్ కంపెనీ లిమిటెడ్ అనుబంధ సంస్థ నిట్టన్ ఇండియా టెక్ (ఎన్ఐటి) పరిశ్రమ అదనపు ఉత్పత్తి కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. హ్యుందాయ్, హోండా, టయోటా, అశోక్ లేలాండ్, రాయల్ ఎన్ఫీల్డ్, యమహా, హెచ్ ఎమ్ ఎస్ ఐ వంటి ప్రముఖ ఆటోమొబైల్ సంస్థలకు వాల్వ్‌లు సరఫరా చేస్తున్న నిట్టన్ ఇండియా, ఈ విస్తరణతో వార్షిక ఉత్పత్తి సామర్థ్యాన్ని 12 మిలియన్ నుండి 24 మిలియన్ ఇంజిన్ వాల్వ్‌లకు పెంచింది. భవిష్యత్తులో ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింత విస్తరించే దిశగా ముందుక..

ఉపాధ్యాయుల ఫిర్యాదుపై సీఎంవో విచారణ

పెళ్లకూరు అక్టోబర్ 24 ప్రభాతవార్త : మండలలో శుక్రవారం మోడల్ ప్రైమరీ స్కూల్ ను జిల్లా విద్యాశాఖ విభాగం అధికారి సీఎంఓ సురేష్ బాబు సందర్శించి పాఠశాలల్లో ప్రభుత్వం కల్పించే విద్యా వసతులు విద్యార్థులందరికీ కచ్చితంగా చేరాలని తెలిపారు. మండల అభివృద్ధి కార్యాల యమును నందు నందు ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల సమావేశంలో పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థుల పట్ల తగిన శ్రద్ధ చూపాలన్నారు. మండల విద్యాశాఖ అధికారులు,బి వెంకటేశ్వర్లు,ఎం శంకరయ్య, సీఆర్పీలు, ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రొయ్యల లారీ బోల్తా

కోట,అక్టోబర్ 24 ప్రభాతవార్త: మండలంలోని తిన్నెలపూడి బ్రాంచి రోడ్డు వద్ద శుక్రవారం రొయ్యలలారీ బోల్తా పడింది. వాకాడు నుంచి గూడూరు వైపు వెళ్లతున్న రొయ్యల లారీ జిడి రోడ్డుపై డివైడర్‌ను ఢికొంది. దీంతో లారీ ఒక్క సారిగా బొల్తా పడింది. లారీలో ఉన్న నలుగురికి స్వల గాయాలైయాయి. సమాచారం తెలుసుకున్న కోట ఎస్ఐ.పవన్‌కుమార్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. గాయాపడ్డావారు ఆసుపత్రికి వేళ్లారు.

సైబర్ నేరంపై తక్షణం..1930కి ఫోన్ చేయాల్సిందే

కోట,అక్టోబర్ 24 ప్రభాతవార్త: సాంకేతికత పెరుగుతున్న కొద్దీ మెసాలూ పెరుగుతున్నాయిని ఎస్‌బిఐ రీజనల్ మేనేజర్ సత్యనారాయణస్వామి అన్నారు కోట మండలం విద్యానగర్ లోని ఎస్‌బిఐలో శుక్రవారం ఖాతాదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమానికి రీజనల్ మేనేజర్ సత్యనారాణ స్వామి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలియని నంబర్ల నుంచి సెల్ ఫోన్లకు కొన్ని మెసేజ్‌లు ఓపెన్ చేసినా చాలు సొమ్ములు గల్లతవుతున్నాయిని,ఇలాంటి బాధితులు తక్షణం టోల్ ఫ్రి నంబర్ 1930కు కాల్ చేయాలని ఆయన సూచించారు. ఎంత త్వరగా పోలీసులకు వివరాలు వెల్లడిస్తే.. అంత త్వరగా పోయిన డబ్బును వెనక్కి రప్పించుకోవచ్చాన్నారు. ఇలా చాల మందికి పోయిన సొమ్ములు వెనక్కి వచ్చేలా చేశామన్నారు. ఈ సమావేశంలో బ్రాంచి మేనేజర్,వి.రెడ్డి నాగేష్. సిబ్బంది విజయకుమార్,ఖాతాదారులు పాల్గొన్నారు.

తలకోన సిద్ధేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

యర్రావారిపాలెం, అక్టోబర్ 24 ప్రభాతవార్త: తలకోన శ్రీ సిద్ధేశ్వర స్వామివారిని చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేను ఆలయ ఈవో, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయ ఆవరణంలో జరుగుతున్న ఆలయ పునః నిర్మాణ పనులను పరిశీలించారు. ఆలయ నిర్మాణ పనులలో నాణ్యత పాటించాలని సూచించారు. నాణ్యతలో ఎలాంటి రాజీ పడకుండా పనులు చేయాలని కాంట్రాక్టర్, ఈవోను కోరారు. కోనేరు నిర్మాణ పనులను, ఆలయ సమీపంలో అధునాతన సౌకర్యాలతో, నూతన వసతులతో నిర్మించిన గదులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తలకోన కార్యనిర్వహణ అధికారి రవీంద్ర రాజు, తలకోన బోర్డు చైర్మన్ సోమనాథ రెడ్డి, ఆలయ అర్చకులు ప్రసాద్ స్వామి, ప్రసన్న కుమార్, మండల అధ్యక్షుడు దేశిరెడ్డి రఘునాథ, ప్రధాన కార్యదర్శి మహేష్ నాయుడు, పార్లమెంటు కార్యదర్శి మధు, యూత్ ప్రెసిడెంట్ నిరంజన్, చిత్తూరు పార్లమెంట్ కన్వీనర్ మల్లూరి దేవి, మహిళా అధ్యక్షురాలు లక్ష్మిదేవి, ఉపాధ్యక్షురాలు శివ రాణి, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు కుంభ నాగరాజ, రైతు కార్యదర్శి ప్రసాద్ నాయుడు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ చిన్నప రెడ్డి, కేశవులు నాయుడు, జైపాల్‌రెడ్డి, ఆలయ అధికారులు, మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

నిండిన గోగర్భమ్‌డ్యామ్: గేటు తెరచి నీరువిడుదల

తిరుమల,అక్టోబర్ 24ప్రభాతవార్తప్రతినిధి: మూడురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు తిరుమలలోని ఐదు ప్రధాన జలాశయాలకు నీరు చేరింది. గోగర్భమ్ డ్యామ్ పూర్తిగా నిండ పోవడంతో శుక్రవారం వేకువజామున ఒకగేటును తెరిచి నీటిని దిగువకు విడుదల చేశారు. గోగర్భండ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 2,894 అడుగులు అయితే నిల్వసామర్థ్యం 2,833లక్షల గ్యాలన్లు నీరు. ప్రస్తుతం 2,804.89 లక్షల గ్యాలన్లునీరు ఉంది. జలాశయాలన్నీ వరదనీటితో నిండటంతో టిటిడి అధికారులు కొంత ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఆలయ అభివృద్ధికై రూ.2.50 కోట్లు మంజూరు

-టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కొండూరు ప్రవీణ్‌రాయల్

-సింగిల్‌విండో చైర్మన్ రాజులగారి వినోద్‌కుమార్ రెడ్డి

చంద్రగిరి, అక్టోబర్ 24 ప్రభాతవార్త: చంద్రగిరి గ్రామదేవత శ్రీమూలస్థాన ఎల్లమ్మ వారి ఆలయ అభివృద్ధికై రూ.2.50 కోట్లు మంజూరు చేయించిన ఎంఎల్ఏ పులివర్తి నానికి చంద్రగిరి ప్రజల తరపున సింగిల్‌విండో చైర్మన్ రాజులగారి వినోద్‌కుమార్ రెడ్డి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కొండూరు ప్రవీణ్‌రాయల్ ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎంఎల్ఏ టిటిడిని కోరినట్లు తెలిపారు. 2025 మే 20న టిటిడి పాలక మండలిలో ఆ మేరకు నిధులు కేటాయిస్తూ తీర్మాణించడం జరిగిందన్నారు. ఈ అంశంపై టిటిడి ఈఓ ప్రభుత్వానికి ప్రతిపాధనలు పంపినట్లు తెలిపారు. దీనిపై స్పందించిన ప్రభుత్వం నిధుల విడుదలకు అమోదం తెలియజేస్తూ దేవాదాయ శాఖ ప్రధాన కార్యదర్శి హరిజవర్‌లాల్ గురువారం ఉత్తర్వులు ఇచ్చారని అన్నారు. టిటిడి శ్రీవాణీ నిధులతో ఆలయానికి ప్రాకారం, రాతి ఫ్లోరింగ్, స్టోర్‌రూమ్ నిర్మాణాలు చేపట్టనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ కేంద్రంలోని ప్రసిద్ధ అమ్మవారి ఆలయ అభివృద్ధికి విశేష కృషి జరిపిన ఎంఎల్ఏకి ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

పంట పొలాలపై నీళ్ళు... ఇరిగేషన్ అధికారులురూ పట్టించుకోండి!

తొట్టంబేడు,అక్టోబర్ 24 ప్రభాతవార్త: మండలాన్ని సస్యశ్యామలం చేసే చెంబేడు కాలువలోని పంట కాలువలు పూడి పోయి,మరమ్మతులకు నోచుకోకుండా స్వర్ణముఖి నీరు పొలాలపై పారుతుందని ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవటం లేదని శుక్రవారం జరిగిన తొట్టంబేడు మండల సర్వసభ్య సమావేశంలో ఎంపిటిసిలు, సర్పంచ్‌లు శివమెత్తారు. మండలాధ్యక్షురాలు ఉన్నం నిర్మల వాసునాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపిడిఓ సురేంద్రనాథ్, తహశీల్దార్ భారతి, వ్యవసాయాధికారి సురేంద్రరెడ్డిలు ప్రజా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. మండలంలో ఐసిడిసి అధికారులు ప్రోటోకాల్ పాటించటం లేదని శాసనసభ్యుని కార్యక్రమాలకు సంబంధించి మండలాధ్యక్షు రాలికి, జడ్పిటిసిలకు సమాచారం ఇవ్వకపోవటం శోచనీయం అని నిలదీసారు. ఎంపిటిసిలకు ఏడాదిగా గౌరవ వేతనాలు ఇవ్వటం లేదని నిలదీసారు. ఒక దశలో వారు సమావేశంను బహిష్కరించాలని నిర్ణయించగా ఎంపిడిఓ బుజ్జగించి సమావేశానికి రప్పించారు. సమావేశంలో తంగేళ్ళ పాళెం ఎంపిటిసి గెరటారెడ్డి మాట్లాడుతూ నెల్లూరుజిల్లాలో ఎంపిటిసిలకు నెల నెలా గౌరవవేతనం ఇస్తుంటే ఇక్కడ ఎందుకు ఇవ్వటం లేదని నిలదీశారు. విద్యుత్ సమస్యకు సంబంధించి లింగమ నాయుడుపల్లి సర్పంచ్ తమ గ్రామంలో ఓ విద్యుత్ స్థంభం రెండు నెలల నుంచి ఇంటిమీద వాలిందని దానిని తొలగించాలని మూడు నెలలు నుంచి విన్నవిస్తుంటే ఎందుకు పట్టించుకోరు? అని ప్రశ్నించారు. ఫోన్ చేస్తే అధికారులు ఎందుకు ఎత్తరని నిలదీసారు. భూసమస్యలకు సంబంధించి ప్రజా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు ఎంఆర్ఓ భారతి వివరణ ఇస్తూ డికేటి సమస్యలు న్నాయని రీవెరిఫేకేషన్ చేస్తున్నామన్నారు. వ్యవసాయానికి సంబంధించి ప్రజా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ వరినార్లు వేసిన ప్రతి రైతుకు ఒక ఎకరాకు మూడు బస్టాల యూరియా ఇస్తామని వివరణ ఇచ్చారు. అంగన్ వాడి భవనాల నిర్మాణాలను పూర్తి చేయాలని సూచించారు. పశుసంవర్ధక శాఖ అధికారి శరత్‌చంద్ర మాట్లాడుతూ పశువులు,పక్షులకు వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మండలంలో ఉపాధి హామీ పథకంలో పనులు చేస్తే బిల్లులు రావటం లేదని ప్రజా ప్రతినిధులు శివమెత్తారు. సమావేశంలో ప్రజా ప్రతినిదులు ప్రేమ్ కుమార్, వెంకటరమణ, చెంచుకృష్ణమ నాయుడులు పలు సమస్యలపై చర్చించారు.

విగ్రహం ధ్వంసం చేసిన యువకుడు అరెస్ట్!

రేణిగుంట అక్టోబర్ 14 ప్రభాతవార్త: రేణిగుంట మండలం గాజులమండ్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని తూకివాకం పంచాయతీ సూర్యనారాయణపురం నందు గురువారం బాటగంగమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన నవీన్‌ను గాజుల మండలం పోలీసులు తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. తిరుపతి అడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారి శుక్రవారం గాజులమండ్యం పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సూర్యనారాయణపురం గ్రామానికి చెందిన నవీన్ అదే గ్రామంలో కొలువైన శ్రీబాట గంగమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేశాడన్నారు. విగ్రహం ధ్వంసం చేస్తుండగా పక్కనే పాఠశాలలో పనిచేస్తున్న మిడ్ డే మీల్స్ వర్కర్ సరోజమ్మ విగ్రహాన్ని ఎందు